KANCHARLA
మనసులో మాట
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
సోమవారం 13 - 04 - 2026 పేజీలు : 16





# మహిళల సాధికారం కోసమే

# నారీ శక్తి వందన్ అధినయం! : మంత్రి సత్య కుమార్ యాదవ్

**విశాఖ , ఎంవిపి కాలని , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** దేశంలోని చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలు కోసం ఎన్డీఏ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు రానున్న నారీ శక్తి వందన్ అధినయం పట్ల రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య ప్రసాద్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 17,18 తేదీల్లో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిష్టాత్మకమైన చారిత్రకమైన ఈ బిల్లును ప్రవేశపెట్ట నున్న సందర్భంగా ఆదివారం నగర బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాదారుప్లోని బోయే ఈ బిల్లుకు అన్ని రాజకీయ పక్షాల మద్దతు తెలపాలని ఆయన పిలుపు నిచ్చారు. దేశంలో సుమారు 50 శాతం మహిళలు ఉన్నప్పటికీ దేశ వ్యాప్తంగా ఉన్న చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం నామమాత్రంగా 13శాతం మాత్రమే ఉఒదన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం కేటాయించగా వారు అక్కడ తమ ప్రతిభను బాగా కనబరిచారన్నారు. మహిళలకు జనధన్ ఖాతాలు కేటాయిస్తే మంచి ఆర్థిక పరిపుష్టి చూపించారన్నారు. ఈ మీడియా సమావేశంలో పాల్గొన్న విశాఖ జిల్లా టీడీపి ప్రెసిడెంట్ చోడే వెంకట పట్టాభిరాం మాట్లాడుతూ కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్లు ఉండటం వల్ల రాష్ట్ర దేశ ప్రగతి వేగంగా జరుగుతోం దన్నారు. కొన్ని దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న మహిళా రిజర్వేషన్ బిల్లు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ కృషి వల్ల ఇప్పుడు సమస్యలన్నీ తొలగి పార్లమెంట్లో ఆమోదించడం వరకు వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. దీనికి అన్ని రాజకీయ పక్షాలు భేషరతుగా మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ మీడియా సమావేశంలో పాల్గొన్న విశాఖ ఉత్తర నియోజక వర్గ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు మాట్లాడుతూ దేశంలోనూ రాస్తాల్లోనూ కాంగ్రెస్ బాగా క్షీణించిందని, ఆ పార్టీకి భవిష్యత్ లేదన్నారు. రాష్ట్రంలో గూగుల్, అర్సెలర్ స్టీల్ కంపెనీ తదితర పరిశ్రమలు కూటమి ప్రభుత్వం తీసుకు వస్తే ఈ క్రెడిట్ ను వైసీపీ నేతలు తమదిగా చెప్పుకోవడాన్ని ఖండిస్తున్నా మన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో తమిళనాడు, వెస్ట్ బెంగాల్లో ప్రభుత్వాలు మారే అవకాశం ఉందన్నారు. ఈ మీడియా సమావేశంలో బీజేపీ విశాఖ అధ్యక్షుడు పరశు రామరాజు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సుజాత రాజ్, బీజేపీ మహిళా అధ్యక్షురాలు ఎన్.జ్యోతి, టీడీపీ విశాఖ జిల్లా మహిళా అధ్యక్షురాలు అనంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 1100 కాల్ సెంటర్ ద్వారా కూడా ఫిర్యాదులు : కలెక్టర్



**పార్వతీపురం , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో అర్జీల వివరాలు మీ కోసం వెబ్ సైట్ లో నమో దు చేయవచ్చని జిల్లా కలెక్టర్ డా.ఎన్ .ప్రభాకర రెడ్డి తెలిపారు. సమర్పించిన అర్జీల స్థాయిని 1100 టోల్ ఫ్రీ నంబ రుకు ఫోన్ చేసి వివరాలు తెలుసు కోవచ్చని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు సోమవారం స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి రోజూ ప్రజల నుంచి వినతులు స్వీకరించుటకు సెల్లార్ లో ప్రత్యేకంగా సెల్ ను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. అర్జీదారు లు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో అర్జీలు నమోదు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, దానికి సంబంధించి సమాచారం తెలు సుకొనుటకు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.

# మహిళా రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం : ఎమ్మెల్యే గౌతు శిరీష



**పలాస , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** 79 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో చట్టసభల్లో అనేకమంది నాయకులు మహిళా సమర్థత గురించి, మహిళా సాధికారత గురించి, మహిళలకు సమాన హక్కుల గురించి మాట్లాడారు. కానీ ఇంతవరకు ఆ మహిళా బిల్లు అన్నది ఆచరణలో కార్యరూపం దాల్చలేదు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదివారం మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న మహిళా రిజర్వేషన్ బిల్లు అన్నది ఒకచట్టం మాత్రమే కాదు, మా మహిళల సమర్థతకు లభిస్తున్న ఒక గుర్తింపు కూడా. గతంలో ఒక మహిళా ప్రధానమంత్రిగా ఉన్న భారతదేశంలో ఇప్పటివరకు ఈ మహిళా రిజర్వేషన్ బిల్లు అన్నది చట్టసభల్లోకి రాకపోవడం నిజంగా ఒక విధంగా దురదృష్టకరంగానే చెప్పుకోవాలి అన్నారు. మహిళ కుటుంబాన్ని నడిపించే ఒక వ్యక్తి మాత్రమే కాదు, సమానమైన అవకాశాలు ఇస్తే సమాజాన్ని సమర్థవంతంగా నడిపించగలిగే శక్తి కూడా అని నమ్మి, మహిళా రిజర్వేషన్ బిల్లుని చట్టసభలో ప్రవేశపెట్టబోతున్న కూటమి పెద్దలకి నిజంగా మా మహిళలందరి తరఫున మీ అందరికీ శతకోటి ధన్యవాదాలు అని అన్నారు. ఆడపిల్లకి ఆస్తి హక్కు కల్పించింది మా తెలుగుదేశం పార్టీ. అదే మహిళల్ని చట్టసభల్లో ఎక్కువ సంఖ్యలో ప్రాధాన్యత గల పదవులిచ్చి పంపించింది తెలుగుదేశం పార్టీ. స్థానిక సంస్థల్లోని 50 శాతం పైగా రిజర్వేషన్లు మహిళలకు కల్పించి ఏనాడో ఆంధ్ర రాష్ట్రంలో మహిళలకు సమానమైన గౌరవాలు కల్పించింది తెలుగుదేశం పార్టీ 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడుతున్న సందర్భంగా, కూటమి ప్రభుత్వంలో మనందరి కలల రాజధాని అమ రావతి బిల్లుని ఇటు లోక్‌సభలో అటు రాజ్యసభలో ప్రవేశపెట్టి అన్ని ప్రతిపక్షాల ఆమోదయోగ్యంతో అమరావతికి చట్టబద్ధత కల్పించిన మన మోదీ గారి ప్రభుత్వంలో, రేపు ఏప్రిల్ 16, 17న ఇటు లోక్‌సభలో అటు రాజ్యసభలో ప్రవేశపెట్టబోతున్న ఎన్నో దశాబ్దాల కలలకు ప్రతిరూపంగా ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లుని ప్రవేశపెడుతున్న కూటమి పెద్దలకి, ఆ మహిళా రిజర్వేషన్ బిల్లుని సమర్థించబోయే ప్రతి ఒక్కరికి మా అందరి మహిళల తరఫున పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.

# సింహాచల క్షేత్రంలో 'కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం' దర్శన వేళల్లో మార్పులు



**సింహాచలం , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దివ్య క్షేత్రమైన సింహాచలంలో అత్యంత పవిత్రమైన "కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం సేవ", కారణముగా ఈ నెల 2026 ఏప్రిల్ 14 (మంగళవారం) స్వామివారి దర్శన వేళల్లో కొన్ని మార్పులు చేసినట్లు ఆలయ నిర్వహకుల తెలిపారు. ఆధ్యాత్మిక సంప్రదాయం ప్రకారం, ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని 'కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం' అంటారు. ఈ పవిత్ర కార్య క్రమంలో భాగంగా గర్భాలయం మొదలుకుని ఆస్థాన మండపము వరకు అన్ని ప్రాకారాలను ప్రత్యేకము గా సంప్రదాయబద్ధంగా శుద్ధి చేస్తారు. ఆలయ పరిసరాలను దైవిక శక్తితో పునీతం చేసే ఈ పవిత్ర కార్యక్రమ నిర్వహణ కారణంగా మంగళవారం నాటి దర్శన సమయాల్లో కొన్ని మార్పులు చేసినట్లు తెలిపారు. మధ్యాహ్నం 2:00 గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకు స్వామివారి సర్వదర్శనాలు నిలుపుదల చేయబడును. తిరిగి మరుచట రోజు యధావిధిగా స్వామివారి దర్శనం లభించును. కావున దూరప్రాంతాల నుండి విచ్చేసే భక్తులు, స్థానిక భక్తులు ఈ సమయ మార్పును గమనించి, దేవస్థాన సిబ్బందికి సహకరించవలసిందిగా కార్యనిర్వణ అధికారి కోరారు.

# పొట్టి శ్రీరాములు త్యాగం తెలుగు ప్రజల మదిలో ఎప్పటికీ ఉంటుంది

## విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 :** అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ కోసం చేసిన త్యాగం ఎప్పటికీ తెలుగు ప్రజల మదిలో ఉండిపోతుందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గజపతినగరం మండలంలోని పాత బగ్గాం హైస్కూల్ ఆవరణలో పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసినందుకు జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులను మంత్రి అభినందించారు. అలాగే రు. 73.60 లక్షలతో నిర్మించిన సీసీ రహదారులు, డ్రైనేజ్‌లను కూడా మంత్రి ప్రారంభించారు. గజపతినగరం జనసేన ఇన్‌చార్జ్ మర్రాపు సురేష్, ఏఎంసీ చైర్మన్ గోపాలరాజు, గజపతినగరం మండల టీడీపీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, మాజీ జడ్పీటీసీ మక్కువ శ్రీధర్, ఆంధ్రా రిజర్వాయర్ ఛైర్మన్ కోడి సతీష్‌కుమార్, పీఏసీఎస్ లెంక బంగారు నాయుడు, క్లస్టర్స్ ప్రదీప్‌కుమార్, గోవింద, నారాయణ అప్పలనాయుడు, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఉక్కు ఉద్యోగులు నిర్వాసిత సమస్యలపై

## ఎంపీ గంటి హరీష్ మాధుర్ కి వినతి పత్రం అందజేసిన టీఎన్టీయూసీ నాయకులు



**గాజువాక , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాదూర్ ని కూర్మన్నపాలెం వచ్చిన సందర్భంగా రాష్ట్ర మినిమం వేజ్ బోర్డు అడ్వైజ్ కమిటీ డైరెక్టర్ విల్లా రామ్మోహన్ కుమార్ టిఎన్టియుసి అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ కలిసి ఈపీఎఫ్ 95 పెన్షన్ రూ 7500 కి పెంచాలి, విఎస్పి లో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు హయ్యర్ పెన్షన్ పెట్టుకోవడానికి అవకాశం కల్పించాలి ఉక్కు కాంట్రాక్ట్ కార్మికుల్ని తొలగించరాదు వయో పరిమితమైన ఉక్కు నిర్వాసిత లకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి, మే డే ఉత్సవాలు నిర్వహించాలి అని వినతి పత్రం అందజేయడం జరిగినది. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి బొండా జగన్, సీనియర్ టిడిపి నాయకులు పప్పు రాజారావు, కత్తి ముత్యాలు పాల్గొన్నారు

# సృష్టిక్షేత్ర నిర్మాణానికి విఘ్నాలు తొలగాలి..నూకాలమ్మ అమ్మవారికి విశేష పూజలు

**నర్సీపట్నం , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** స్థానిక పెద్ద చెరువు వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన 108 అడుగుల శివపార్వతుల 'సృష్టి క్షేత్రం' విగ్రహాల ఏర్పాటుకు ఎదురవుతున్న ఆటంకాలు తొలగిపోవాలని కోరుతూ శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సంకల్పంతో నర్సీపట్నం ప్రాంతాన్ని ఒక గొప్ప ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఈ బృహత్తర ప్రాజెక్టును చేపట్టారు. ఈ క్రమంలో ఎటువంటి అడ్డంకులు కలగకూడదనే ఉద్దేశంతో దేవస్థానం చైర్మన్ కొరప్రోలు శ్రీనివాస్ ఆధ్వర్యంలో



భక్తులు, టీడీపీ నాయకులు డప్పు వాయిద్యాల నడుమ పసుపు నీళ్ల బిందెలతో ఊరేగింపుగా ఆలయానికి చేరు కున్నారు. అనంతరం అమ్మవారికి పాలా భిషేకాలు, కుంకుమ పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సృష్టి క్షేత్రం వంటి పవిత్రమైన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పెట్ల గణేష్, వైఎస్సార్సీపీ నాయకులు దుష్ట శక్తుల్లా మారి అద్దు తగులుతున్నారని తీవ్రంగా విమర్శిం చారు. 108 అడుగుల భారీ విగ్రహాల ఏర్పాటు ద్వారా ఈ ప్రాంతం ఆధ్యాత్మికం గానే కాకుండా పర్యాటక రంగాన్ని కూడా అభివృద్ధి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో నూకాంబిక అమ్మవారి ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయలేక పోయిందని, కానీ అయ్యన్న పాత్రుడు చొరవతో కేవలం ఆరు నెలల్లోనే పనులు పూర్తయ్యాయని గుర్తు చేశారు. స్థానిక ఆచారాల పట్ల అవగాహన లేని



వారు ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఈ అడ్డంకులన్నీ తొలగి క్షేత్ర నిర్మాణం సత్వరం పూర్తి కావాలని ఆకాంక్షిస్తూ అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, టీడీపీ శ్రేణులు మరియు పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

# గరుగుబిల్లి మండలంలో ముమ్మరంగా వాహన తనిఖీలు

**జియ్యమ్మవలస , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** మైనర్ బైక్ రైడింగ్ కు అడ్డుకట్ట వేసి రోడ్డు ప్రమాదాలను నివారించాలనే ఉద్దేశ్యం తో ఆదివారం గరుగుబిల్లి మండలం లో ముమ్మరంగా వాహన తనిఖీలు చేయడం జరిగిందని గరుగుబిల్లి ఎస్.ఐ షేక్ పక్రుద్దీన్ తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఐపీఎస్ మరియు అడిషనల్ ఎస్పీ ఎం వెంకటేశ్వరరావు వారి ఆదేశాల మేరకు గరుగుబిల్లి పోలీస్ స్టేషన్



పరిధిలో బురద వెంకటాపురం మరియు ఖడ్గవలస జంక్షన్ లలో మైనర్ డ్రైవింగ్ కు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందని ఎస్.ఐ తెలిపారు. దీని లో భాగంగా బైక్ రైడింగ్ చేస్తున్న లైసెన్స్ లేని యువకులు మరియు 18 సంవత్సరాలు నిండని యువకులను ఆపి వారిని పోలీస్ స్టేషన్ కు పిలిచి రోడ్డు ప్రమాదాలపై కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు .అదే విధంగా వారి తల్లిదండ్రులకు కూడా కౌన్సిలింగ్ నిర్వహించే నిమిత్తం పోలీస్ స్టేషన్ తీసుకొని రావల సిందిగా తెలియ పరచడమైనదని ఎస్.ఐ పక్రుద్దీన్ తెలిపారు.

# ప్రజా దర్బార్ లో వినతుల స్వీకరణ

## - సమస్యలు పరిష్కారానికై సంబంధిత అధికారులతో చర్చించిన కర్రోతు బంగారాజు



**నెల్లిమర్ల , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారాజు తన నివాసంలో ముఖ్యమంత్రి ఆదేశానుసారం"ప్రజా దర్బార్" అనే కార్యక్రమాన్ని నిర్వహించి కార్యకర్తలు,ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వినతులలో భూ సమస్యలు,సిసి రోడ్లు, కాలువలు, ఎలక్ట్రికల్, గత ప్రభుత్వంలో ఉపాధి కోల్పోయిన బాధితుల సమస్యలు గ్రామాల్లో మౌలిక వసతుల సమస్యలు,గత ప్రభుత్వంలో రీ-సర్వే వలన జరిగిన పొరపాట్లు సమస్యలను వినతులు ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలనుసారం ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని. నియోజకవర్గంలోని ప్రజలు వారి సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యూరులో భారీగా గంజాయి స్వాధీనం

## - ఇద్దరు అరెస్ట్... మరికొందరు పరారీ!



**కొయ్యూరు , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** గంజాయి అక్రమ రవాణాపై పోలీసులు గట్టిగా కొరడా ఝళిపించారు. కొయ్యూరు పోలీసుల దాడిలో భారీ మొత్తంలో గంజాయి పట్టుబడింది. ఈ ఘటనలో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేయగా, మరికొందరు పరారీలో ఉన్నారు.సిఐ శ్రీనివాసరావు మీడియాకి తెలిపిన వివరాలు ప్రకారం..ఏప్రిల్ 11న విశ్వసనీయ సమాచారం అందుకున్న కొయ్యూరు ఎస్ఐ పి. కిశోర్ వర్మ తన సిబ్బందితో కలిసి చీడిపాలెం జంక్షన్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ సమయంలో బూధరాళ్ల వైపు నుంచి వచ్చిన ఓ ఆటోను ఆపేందుకు ప్రయత్నించగా...అందులో ఉన్న వ్యక్తులు పారిపోవడానికి యత్నించారు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే ఆటోను అదుపులోకి తీసుకుని ఇద్దరిని పట్టుకున్నారు.ఆటోను తనిఖీ చేయగా... ప్రత్యేకంగా తయారు చేసిన అరలలో దాచిన 32 ప్యాకెట్ల గంజాయి బయటపడింది. మొత్తం బరువు 69.600 కిలోలు ఉందని, గంజాయితో పాటు ఆటో, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.అరెస్టు అయిన తాళే కోటిబాబు,పడియామి బచేల్ అనువారు ఒడిశా ఒడిశాకు చెందినవారని తెలిపారు.

ఈగంజాయి ఒడిశా రాష్ట్రం నుంచి సామర్ల కోట రైల్వే స్టేషన్ ద్వారా తమిళనాడుకు తరలిస్తున్నట్లు గుర్తిం చామ న్నారు. ఈ ఘటనపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేశా మన్నారు.పరారీలోఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలను వేగ వంతం చేశామని చెప్పారు.పట్టుబడిన గంజాయి విలువ సుమారు 34 లక్షల 80 వేలు రూపాయలు ఉంటుందని అన్నారు .మాదక ద్రవ్యాల అక్రమ రవాణా లేదా విక్రయాలపై సమాచారం ఉంటే వెం టనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకుఅధికారులు విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల, మొదటి బ్యాచ్ పీజీ విద్యార్థులకు ఓరియెంటేషన్



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 :** ప్రభుత్వ వైద్య కళాశాల (జీఎంసీ), విజయనగరంలో మొదటి బ్యాచ్ పీజీ విద్యార్థుల కోసం 2026 ఏప్రిల్ 6 నుండి 11 వరకు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించబడింది.

జనరల్ మెడిసిన్, ప్రసూతి �	 స్త్రీరోగ విభాగం, జనరల్ సర్జరీ, అనస్థీషియాలజీ మరియు పిల్లల వైద్య విభాగాల్లో మొత్తం 20 మంది పీజీ విద్యార్థులు కళాశాలలో చేరారు.ఏప్రిల్ 6న నిర్వహించిన ప్రారంభ కార్యక్రమంలో జీఎంసీ శ్రీకాకుళం మాజీ ప్రిన్సిపాల్ మరియు కార్డియాలజీ ప్రొఫెసర్ డా. రవి వెంకట చెలం ఓరియెంటేషన్ ఉపన్యాసం అందించారు. ఆరు రోజుల పాటు జీఎంసీ విజయనగరం అధ్యాపకులు వివిధ అంశాలపై సెషన్లు నిర్వహించారు.ఏప్రిల్ 11న నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఆంధ్ర మెడికల్ కాలేజ్ మాజీ ప్రిన్సిపాల్ప్లాస్టిక్ సర్జన్ డా. పి.వి. సుధాకర్ "మీ కలలను నిజం చేసుకునే దిశగా" అనే అంశంపై ప్రసం గించారు. కార్యక్రమంలో పాల్గొన్న పీజీ విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం జీఎంసీ విజయనగరం ప్రిన్సిపాల్ డా. బి. దేవి మాధవి మార్గదర్శకత్వంలో, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపరిం టెండెంట్ డా. అల్లూ పద్మజ, అకాడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డా. కె.ఎస్. ఎస్. సరోజిని దేవి మరియు పీజీ అకాడమిక్ కోఆర్డినేటర్ డా. కె.వెంకట చలం ఆధ్వర్యంలో నిర్వహించబడింది.

# మై హోమ్ లో వెంకటేశ్వర స్వామి కళ్యాణం ఉత్సవాలు ప్రారంభం

**ఎలమంచిలి టౌన్ , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** మండలంలో ములకలాపల్లి మై హోమ్ ఇండస్ట్రీస్ సిమెంట్ ఫ్యాక్టరీ ఆవరణలో వెలసిన శ్రీ ఊహ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవాలు ఆదివారం నాడు ఘనంగా జరిగింది.

ఫ్యాక్టరీ యజమాని జూపల్లి రామేశ్వరరావు, కుమారి దంపతులు  మహా కుంభ స్థాపన, అగ్ని ప్రతిష్ట, ధ్వజస్తంభ ఆరాధన అప్పగింతలు, కళ్యాణ మహోత్సవం కళ్యాణ మహోత్సవం వేద పండితులు నడుమ శాస్త్రత్తంగా జరిగాయి. అనంతరం భారీ స్థాయిలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవం కి స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ కుమార్ , ఎంపీపీ రాజాన శేషు, మాజీ ఎంపీ పప్పలు చలపతి





రావు, భాష రోడ్ల అభివృద్ధి శాఖ చైర్మన్ ప్రగడ నాగేశ్వర రావు, కూటమి నాయకులు కొలుపులూరి విజయ బాబు, రాజు, ఇతశెట్టి సన్యాసి నాయకులు, గొన్నబత్తుల శేషు, నాని, అన్నంబాబ్జి, లింకు నాయుడు, ఫ్యాక్టరీ హెడ్ రామస్వామి, శ్రీనివాస రావు వెంక ట్రావు తదితరులు పాల్గొన్నారు.

# పరవాడలో బ్లాక్ లో ఇండేన్ గ్యాస్




**- ఆన్ లైన్ లో గ్యాస్ బుక్ చేస్తే సంబంధం లేదంటున్న ఏజెన్సీ**
**- పట్టించుకోని సివిల్ సప్లై అధికారులు**
**- అవస్థలు పడుతున్న ప్రజలు**



**ఎఅనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** పరవాడ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో గృహ గ్యాస్ ఎల్పీజీ (ఎల్పిజి) కోసం గ్రామీణ ప్రజలు పలు ఇబ్బందులు ఎదు ర్కొం టున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం సిలిండర్ విడిపించుకోవడానికి సిలిండర్ కు సిలిండర్ కు మధ్య 45 రోజులు గడువు విధించింది. దీంతో గ్రామీణ నిరక్షరాశులకు, వృద్ధులకు అర్థం కాక అయోమయానికిగురవుతున్నారు. ఇదే అదునుగా కొందరు తన నైపుణ్యం ప్రదర్శించి దండుకుంటున్నారు. సోషల్ మీడియా లో గ్యాస్ కొరతను ఉందంటూ తప్పుడు ప్రచారాలు ఉండడంతో నిరుపేదలలో మరింత భయాందోళన గురవుతున్నారు. గ్యాస్ పై వస్తున్న వదంతులకు గ్యాస్ ఏజెన్సీలు వివరణ ఈకపోవడంతో వినియోగాలకు వాస్తవాలు తెలియడం లేదు. తోటాడకు చెందిన కె జగ్గ సూరి ఆన్ లైన్ లో మార్చి 25 న గ్యాస్ బుక్ చేసుకున్నారు. వెనువెంటనే అకౌంట్ నుంచి రూ.920 కట్ అయినవి. గ్యాస్ సిలిండర్ యథా ప్రకారం వస్తుంది కదా అని ఊరుకున్నారు. ఎంతకు రాకపోవడంతో పరవాడ గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి అడిగారు. ఆ డబ్బులు గ్యాస్ ఏజెన్సీ కి సంబంధం లేదని ఆ డబ్బులు ఐఓసి అకౌంట్ లో పడి ఉంటాయని, మేము గ్యాస్ సిలిం డర్ ఇవ్వలేమని చెప్పారని బాధితులు వాపోయారు. అలాంటప్పుడు ఆన్ లైన్ లో గ్యాస్ బుక్ చేసుకోమని ఎందుకు చెప్పడం, గడువు ఉంటే ఎందుకు ఆన్ లైన్ లో బుక్ అయిందని ప్రశ్నించాడు, అని బాధితుడు ప్రశ్నించిన ఫలితం లేకుండా పోయింది. తోటాడ పరిసర ప్రాంతాలలో సిలిండర్ కు అదనంగా 50 రూపాయలు కొన్ని సంవత్సరాలుగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న అటు గ్యాస్ ఏజెన్సీ గాని ఇటు అధికారులు గాని పట్టించుకోవడం పట్ల వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరవాడ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో హోటల్స్, క్యాటరిం గ్, ఇతర (షాపులు) కేంద్రాలనిర్వాహకులు బ్లాక్ మార్కెట్ లో గృహ గ్యాస్ 2వేలు వరకు ముట్టచెప్పి, గ్యాస్ సిలిండర్లు బ్లాక్ మార్కెట్ లోకొంటున్నామని బహిరంగంగానే చెబుతుండడం విశేషం. ఇటు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు అలాగే అధికారులు ఎక్కడ బ్లాక్ మార్కెట్ లేదని, గృహ అవసరాలకు బుక్ చేసుకున్న వారికి సకాలంలో సిలిండర్ అందజేస్తున్నాము అని అంటున్నారు. అలాంటప్పుడు బ్లాక్ మార్కెట్ లో ఎలా సిలిండర్ దొరుకుతుందో గ్యాస్ ఏజెన్సీ వారికి అలాగే అధికారులకే తెలియాలి. సంబంధిత అధికారులు రెండు లేదా మూడు రోజులలోనే బుక్ చేసుకున్న వినియోగదారుల ఇళ్లకు డెలివరీ చేస్తున్నాము అంటున్నారు. క్షేత్రస్థాయిలో వారం రోజులు దాటాకే, ఎన్ని రోజులైనా కావచ్చు సిలిండర్ సరఫరా చేస్తున్నారు. యుద్ధం జరుగుతున్న సమయంలో చాలా దేశాలు గ్యాస్ తెచ్చుకోలేక పోతు న్నాయి మోదీ సారథ్యంలో దేశానికి గ్యాస్ కొరత లేకుండా చేయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. సదరు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో కొన్ని గ్రామాలలో కొందరు వ్యక్తులు పదుల సంఖ్యలో గ్యాస్ సిలిండర్ల ను ఏర్పాటు చేసుకొని అద్దెకు ఉంటున్న పేదలకు అధికరేట్లకు గ్యాస్ సిలిండర్లు అమ్ముకోవడం చాలా సంవత్సరాలుగా జరుగుతుంది. ఇటువంటి బ్లాక్ మార్కెట్ అక్రమ అమ్ముకున్నదారులకు సులభంగా గ్యాస్ సిలిండర్లు దొరకడం ఏజెన్సీ లీలలలో ఒకటి. మరో ప్రక్క రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయంపై చాలా గట్టిగానే కృషి చేస్తుంది అయినప్పటికీ కొందరు గ్యాస్ ఏజెన్సీలు, అధికారులు పుణ్యమా అని ప్రభుత్వాలకు చెడ్డ పేరు వచ్చే ప్రమాదం ఉంది.

### జిల్లాలో సివిల్ సప్లై శాఖ ఉందా...?

గ్యాస్ ఏజెన్సీలు చేస్తున్న బ్లాక్ మార్కెట్ పై చర్యలు తీసుకోవాల్సిన జిల్లా పౌర సరఫరాల శాఖ నిద్రిస్తుందా..? నిద్ర నటిస్తుందా..? అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. అసలు జిల్లాలో సివిల్ సప్లై విభాగం ఉందా అని అనుమానం సర్వత్ర వ్యక్తం అవుతుంది. గ్యాస్ ఏజెన్సీ లతో కుమ్మక్కై బ్లాక్ మార్కెట్ ను జిల్లా సివిల్ సప్లై అధికారి మూర్తిప్రోత్సహిస్తున్నట్లు అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్యాస్ ఏజెన్సీల అక్రమ దందా జిల్లా, మండల సివిల్ సప్లై అధికారుల పాత్ర పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ప్రజలు,ప్రజా సంఘాలు కోరుతున్నాయి. బిజెపి సీనియర్ నాయకులు పొలమరశెట్టి  నాగేశ్వరరావు మాట్లాడుతూ తోటాడ పరిసర ప్రాంతాలలో నిబంధనలు ప్రకారం గ్యాస్ బుకింగ్, గ్యాస్ డెలివరీ అలాగే అదనంగా డబ్బులు ముక్కు బండి ముక్కు పిండి వసూల్ చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీజీ గల్ఫ్ యుద్ధ తీవ్రతను ముందుగానే ఊహించి,వ్యూహాత్మకంగావ్యవహరించి ఆటుపోట్లు ఎదుర్కొని దేశ ప్రజలకు గ్యాస్ కొరత  లేకుండా చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎప్పటికప్పు డు సంబంధిత వర్గాలతో సమావేశాలు నిర్వహించి బ్లాక్ మార్కెట్ ను కట్టడి చేశారు. గ్యాస్ వినియోగదారులకు ఎటువంటి సమస్యలు రాకుండా అధికారులు క్షేత్రస్థాయిపరిశీలనలు చేయాలి.అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలకు చెడ్డ పేరు రాకుండా అలాగే సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా చూసే బాధ్యత అటు గ్యాస్ ఏజెన్సీ ఇటు అధికారులపై ఉంది.

## గరుడాద్రి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణి నక్షత్రం సందర్భంగా మహాభిషేకం



**గాజువాక , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** జీవీఎంసీ 65వ వార్డు బానోజీ తోట వంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణి నక్షత్రం (స్వామివారు జన్మ నక్షత్రం) సందర్భంగా స్వామివారికి మహాభిషేకం ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ నేతృత్వంలో వైభవముగా వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు ఉష శ్రీనివాస చార్యులు, విజయ నాయక్ చే ప్రత్యేక కలంకరణ చేసి మహా అభిషేకం నిర్వహించారు. ముఖ్య అతిథులు మాట్లా డుతూ ఉత్తర ద్వారంలో ఉత్తరాంధ్రలో వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయం రెండవది. స్వామివారిని ఏడు వారాలు ముడుపులు కట్టి పూజలు చేసినవారికి స్వామివారి కృపా కటాక్షాలు ఉంటాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. అనంతరం తీర్థప్రసాదాలు వితరణ జరిగినది. వీక్షించిన భక్తులకు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని కోరుతున్నామని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెంటకోట రాజు, జీవన్ జ్యోతి అప్పారావు దంపతులు,బి.వెంకటేష్, మరియు ఆలయ సేవకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెదబయలు శ్రీశ్రీశ్రీ మోదమ్మ ఉత్సవాలకు కమిటీ ఏర్పాటు




**పెదబయలు , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ తల్లి ఉత్సవాలకు సంబంధించి ఉత్సవ కమిటీ ఎన్నిక ఆలయంలో నిర్వహిం చారు. గత ఏడాది నియమించిన కమిటీనే కొన సాగించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా కిమం కరి బొంజుబాబు, కార్యదర్శిగా టి. చక్రధర్, కోశాధికారిగా ఎ. శశిధర్ చంద్రమౌళి కొనసా గుతారు. ఉత్సవాలు వచ్చే నెల 24 నుంచి 26 వరకు ఉత్సవాలు జరుగుతాయని కమిటీ ప్రతి నిధులు తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాలకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని కమిటీ కోరింది. ఈ కార్యక్రమా నికి గ్రామ పెద్దలు గంపరాయి. సూరయ్య, దడియా.రాంబాబు, కొంటా.సూర్యనారా యణ, లొట్టి. గణేష్ (బుజ్జి), చెండా. రమేష్ కుమార్ , కూడ.వెంకటరమణ, వర్తక సంఘం, మోటార్ యూనియన్, తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుడు అనుమాన స్పద మృతి

**ఎలమంచిలి టౌన్ , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** ఎలమంచిలిపట్నంలో ఏఎస్ఆర్ కాలనీ కి చెందిన వైసీపీ నాయకుడు మాజీ కౌన్సిలర్ భర్త రాయి సతీష్ గత రాత్రి మృతి చెందినట్లు పట్టణ ఎస్సై సావిత్రి తెలిపారు. అనకాపల్లి క్లూస్ టీం కూడా వచ్చి పరిశీలించడం జరిగిందని, సతీష్ ది ఆత్మహత్య, హత్య, తీవ్ర గుండెపోటుతో మృతి చెందాడ అన్నది పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని, కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతిగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. శవ పంచనామా నిమిత్తం మార్చురీకి మృతదేహాన్ని తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వైభవంగా ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవం

### అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



**శృంగవరపుకోట , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** శృంగవరపుకోట నియోజకవర్గం లోని కొత్తవలస మండల పరిధిలోని కాటకాపల్లి గ్రామంలో వెలసిన ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవ మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. నూతనంగా నిర్మించిన ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం ఆమె అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గ్రామ దేవతల అనుగ్రహం వల్ల గ్రామాల్లో శాంతిసౌభాగ్యాలు వెల్లి విరుస్తాయని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక చింతన పెరగడం శుభపరిణామమని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా తమ హైందవ ధర్మానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రజల్లో భగవంతుని పట్ల భక్తి, శ్రద్ధలు వెల్లివిరియాలని అప్పుడే సమాజంలో ప్రజలందరూ సుఖశాంతులుతో ఉంటారని, తెలియజేశారు... భగవంతుని పట్ల ఆధ్యాత్మిక చింతన పట్ల నమ్మకం లేకపోతే సమాజంలో విచ్చలవిడితనం పెరిగి ప్రజలకు శాంతి సౌభాగ్యాలు కరువవుతాయని, కనుక ప్రజలందరూ కూడా ఎల్లప్పుడూ భక్తి భావంతో ఉండాలని ఎమ్మెల్యే తెలియజేశారు. ఆలయ నిర్మాణానికి కృషి చేసిన గ్రామస్తులను, భక్తులను ఆమెఅభినందించారు. ప్రభుత్వం తరపున ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ,స్థానిక నాయకులు, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల కోలాహలంతో, అమ్మవారి నామస్మరణతో మారుమోగింది.



## గంపరాయి వంతెన సమీపం మత్స్యగెడ్డలో వృద్ధుడి మృతదేహం లభ్యం



**పెదబయలు , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** మండలంలోని గంపరాయిపంచాయతీ, అల్లంపుట్టు గ్రామానికి చెందిన తుర్రె సోమన్న (68) మృతదేహం స్థానిక మత్స్యగెడ్డలో లభ్యమైనట్లు ఎస్ఐ. టి. వెంకటేష్ తెలిపారు. పోలీసులు, మృతుడి కుమార్తె బాలమ్మి తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 9వ తేదీ ఉదయం 10 గంటల సమయంలో సోమన్న గంప రాయి పంచాయతీ కేంద్రానికి వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరారు. సాయంత్రమైనా ఆయన తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆం దోళన చెందారు. రెండు రోజులుగా గాలిస్తున్న క్రమంలో, గంపరాయి వంతెన సమీపంలోని మత్స్యగెడ్డలో ఆయన మృతదేహాన్ని స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుమార్తె బాలమ్మి ఫిర్యాదు మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీయించారు. అనంతరం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. మృతుడి స్వగ్రామం పెదకోడాపల్లి పంచాయతీలోని కుసుమగరువు కాగా, 20 ఏళ్ల క్రితం భార్య మృతి చెందడంతో అల్లంపుట్టులో కుమార్తె వద్దే ఉంటున్నాడు. బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తూ కాలుజారి గెడ్డలో పడి మునిగిపోయి ఉంటారని కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. తండ్రి మరణంతో కుమార్తె కన్నీటి పర్యంతమయ్యింది. స్థానిక ఎస్ ఐ. టి. వెంకటేష్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు పెంటమాంబ అమ్మవారి మారువారం పండగ



**గాజువాక , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** పెదగంట్యాడ నెల్లిముక్కు గ్రామ పంచాయతీ ప్రజల ఆరాధ్య దేవత శ్రీ పెంటమాంబ అమ్మవారి మారువారం పండుగ సోమవారం శ్రీ కుంచు మాంబ అమ్మవారి పండుగలు మంగళవారం జరపానున్నామని నెల్లిముక్కు గ్రామ పంచాయతీ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ మారు వారం పండుగలలో తెల్లవారుజాము నుండే దర్శనలు ఉంటాయని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణ లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా తెలిపారు.

## మర్రివలసగ్రామంలో త్రాగు నీరు సౌకర్యం కల్పించాలి : సిపిఎం



**అరకులోయ , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలం చంపి పంచాయతీ పరిధిలో గల మర్రివలస గ్రామంలో త్రాగునీరు సౌకర్యం కల్పించాలని చంపి పంచాయితీ సిపిఎం కార్యదర్శి గేమేలి జగన్నాధం తెలిపారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మరియు వలస గ్రామంలో సుమారుగా 10 కుటుంబాలు నివాసం కలిగి జీవిస్తున్నారని అయితే గ్రామంలో గతంలో బోరు వేయించి వీధుల్లో కొళాయి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే ఆ బోరులో మంచినీరు తోడేటప్పుడు నీరు రాకపోవడం వల్ల మహిళలు నానా అవస్థలు పడుతు న్నారన్నారు. ఇప్పటికైనా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి మర్రివలస గ్రామంలో మరమ్మతుకు గురి అయిన బోరును మరమ్మత్తులు చేపట్టి ప్రజల దాహార్తికి చర్యలు తీసుకోవాలని లేని పక్షాన గ్రామ మహిళలతో కలసి అసలు త్రాగునూరు సౌకర్యం కల్పించే వరకు ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు బి కోటేశ్వరరావు సిపిఎం పార్టీ సభ్యులు దాను మర్రివలస గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## బెట్టింగ్ కి పాల్పడితే కఠిన చర్యలు

- యువత సెల్ ఫోన్లు పరిశీలన చేస్తున్న ఎస్ఐ బి.గణేష్ హెచ్చరిక



**నెల్లిమర్ల , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** యువత భవిష్యత్తును చిదిమేస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, జూదాలపై నెల్లిమర్ల పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఆదివారం నెల్లి మర్ల జంక్షన్‌లో ఎస్ఐ బి. గణేష్ ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా యువత సెల్‌ఫోన్ల ను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు, బెట్టింగ్ యాప్‌ల వినియోగంపై ఆరా తీశారు.

ఈ సందర్భంగా ఎస్ఐ గణేష్ మాట్లాడుతూ బెట్టింగ్‌లో గెలిచేది కేవలం బ్రోకర్లు మాత్రమేనని, ఆడేవారు కేవలం డబ్బులు పోగొట్టుకుని అప్పుల ఊబిలో కూరు కుపోతారని స్పష్టం చేశారు. చదువుకోవాల్సిన విద్యార్థులు బెట్టింగ్‌కు బానిసలై, చివరకు ఏం చేయాలో దిక్కుతోచక ఆత్మహత్యలకు పాల్పడటం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా వ్యక్తిగతంగా గానీ, బ్రోకర్ల ద్వారా గానీ బెట్టింగ్ పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మీ ప్రాంతంలో ఎవరైనా క్రికెట్ బెట్టింగ్, పేకాట మరే ఇతర అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే 91211009444 నెంబర్ కి ఫోన్ చేయాలని సూచించారు.

# మానవత్వానికి నిలువెత్తు రూపం

## జిల్లా వాసుల హృదయాలను గెలుచుకున్న కలెక్టర్

**పార్వతీపురం / సీతానగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 :** ఒక జిల్లాకు అత్యున్నత అధికారి అంటే సాధారణంగా భారీ కాన్వాయ్, కట్టుదిట్టమైన భద్రత, ఎవరికీ అందనంత ఎత్తులో ఉండే హోదా.. ఇవే మనకు కనిపిస్తాయి. కానీ పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి వీటన్నింటికీ భిన్నమని, ఆయనది పదవి కంటే పైమెట్టులో ఉండే మానవత్వమని నేటి ఘటనతో మరోసారి రుజువైంది. ఆదివారం తన అధికారిక పర్యటనలు ముగించుకుని తిరిగి వస్తుండగా, సీతానగరం మండలం చినభోగిలి సమీపంలో జరిగిన ప్రమాదం ఆయనలోని కరుణా హృదయాన్ని ఆవిష్కరించింది. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న బాధితుడిని చూసి కలెక్టర్ స్పందించిన తీరు, మన్యం జిల్లా చరిత్రలో ఒక సువర్ణాధ్యాయంగా నిలిచిపోతుంది.





**కాన్వాయ్ ఆగింది.. కరుణ మొదలైంది**

చినభోగిలి వద్ద ఒక వ్యక్తి బైక్ పై నుండి కిందపడి తీవ్ర గాయాలతో రోడ్డు పక్కన ప్రాణాపాయ స్థితిలో ఉండటాన్ని గమనించిన కలెక్టర్ , క్షణం కూడా ఆలోచించకుండా తన కాన్వాయ్‌ను నిలపాలని ఆదేశించారు. ప్రమాదానికి గురైన వ్యక్తి బొబ్బిలి మండలం, కృష్ణరాయపురం గ్రామానికి చెందిన అజర్ శ్రీనివాసరావుగా గుర్తించారు. తీవ్రమైన గాయాలతో అపస్మారక స్థితిలో పడి ఉన్న శ్రీనివాసరావును చూడగానే కలెక్టర్ గారు చలించిపోయారు. సాధారణంగా ఇలాంటి సమయాల్లో అధికారులు ఫోన్ ద్వారా ఆదేశాలు ఇచ్చి వెళ్ళిపోతుంటారు. కానీ, కలెక్టర్ మాత్రం స్వయంగా కారు దిగి, బాధితుడి వద్దకు వెళ్లి పరిస్థితిని గమనించారు. సమయం మించిపోతే ప్రాణం పోతుందన్న ఆవేదన ఆయన కళ్ళలో కనిపించింది. తన కారు పాడవుతుందనో, లేదా ప్రోటోకాల్ ఇబ్బందులు వస్తాయనో ఏమాత్రం ఆలోచించకుండా, ఆ సామాన్యుడిని తన కారులోనే ఎక్కించుకున్నారు.

**మన్యం జిల్లాలో ఇదే ప్రథమం.. అరుదైన చొరవ...**

పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడిన తర్వాత ఒక జిల్లా కలెక్టర్ స్వయంగా ఒక రోడ్డు ప్రమాద బాధితుడిని తన కారులో ఎక్కించుకుని ఆసుపత్రికి తరలించడం ఇదే మొదటి సారి. జిల్లా గతిని మార్చే పాలనా నిర్ణయాలతోనే కాకుండా, ఇలాంటి అసాధారణ మానవతా దృక్పథంతో కూడా ఆయన ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. అధికార బలంతో కాకుండా, ప్రేమతో ప్రజలను ఎలా గెలుచుకోవచ్చో ఆయన నిరూపించారు. చుట్టుపక్కల ఉన్న జనం కలెక్టర్ చొరవ చూసి ఆశ్చర్యపోవడమే కాకుండా, ఆయనలోని సేవా గుణానికి ఫిదా అయిపోయారు.

**అండగా.. స్వయంగా ఆసుపత్రిలో**

ముందుగా బాధితుడు అజర్ శ్రీనివాసరావును సమీపంలోని సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసు కెళ్లారు. అక్కడ వైద్య సిబ్బందితో మాట్లాడి, స్వయంగా దగ్గరుండి ప్రాథమిక చికిత్స చేయిం చారు. అయితే బాధితుడి పరిస్థితి విషమంగా ఉందని, అపస్మారక స్థితి నుండి కోలుకోలేదని గుర్తి ంచిన కలెక్టర్, అక్కడితో తన బాధ్యత తీరిపో యిందని అనుకోలేదు. మళ్ళీ అదే కారులో బాధితు డిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి, అక్కడ జాయిన్ చేసే వరకు ఆయన వెన్నంటే ఉన్నారు.

**ప్రశంసల జల్లు.. ఆదర్శప్రాయం**

కలెక్టర్ అంటే పాలనలోనే కాదు.. ప్రాణాలను కాపాడటంలో కూడా ముందే ఉంటారు అంటూ జిల్లా వ్యాప్తంగా ఇప్పుడు ప్రభాకర రెడ్డి గారి పేరే మారుమోగిపోతోంది. అపస్మారక స్థితిలో ఉన్న కృష్ణరాయపురం వాసికి అపన్నహస్తం అందించి ప్రాణదాతగా నిలిచిన తీరు అద్భుతమని అందరూ కొనియాడుతున్నారు. సోషల్ మీడియా వేదికగా, బహిరంగంగా ప్రజలు ఆయనపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఒక ఉన్నత అధికారి ఇలాంటి ఉదాత్తమైన పని చేస్తే, అది సమాజంలోని అందరికీ గొప్ప స్ఫూర్తినిస్తుంది. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడంలో ఆయన చూపిన ఈ చొరవ ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని, ఇలాంటి కలెక్టర్ మా జిల్లాకు ఉండటం మా అదృష్టమని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.!

## మతిస్థిమితం లేని బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

**పెందుర్తి , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** మతిస్థిమితం లేని బాలుడు రోడ్లపై తిరుగుతుండగా పోలీసులు గుర్తించి విచారించి తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.

పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని వేపగుంట జంక్షన్ వద్ద గస్తీ నిర్వహిస్తున్న సమయంలో బ్లూ కోట్ కానిస్టేబుల్ గోవింద్ సుమారు 10--11 సంవత్సరాల వయస్సు కల బాలుడు అనాథగా, అయోమయ స్థితిలో తిరుగుతున్నట్లు గమనించారు. తక్షణమే అప్రమత్తంగా స్పందించిన కానిస్టేబుల్ గోవింద్ ఆ బాలుడిని రక్షణలోకి తీసుకుని, పెందుర్తి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి సంరక్షించారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ కె.వి. సతీష్ కుమార్ మార్గదర్శకత్వంలో బాలుడి వివరాలు తెలుసుకునేందుకు చర్యలు చేపట్టగా, అతని ఫోటోను సోషల్ మీడియా ఇతర ముఖ్యమైన గ్రూపులలో షేర్ చేశారు. ఈ క్రమంలో, ఆ బాలుడు శ్రుజన్ జోయల్ (11 ), టీచర్స్ లేఅవుట్, సుజాత నగర్, పెందుర్తి అని గుర్తించారు.

# బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం కావాలి

## - బిజేపి కార్యశాలలో పరశురామరాజు,కేఎన్ఆర్

**గాజువాక , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** వడ్లపూడి మండలం ప్రశిక్షణ మహా అభియాన్ 2026 కార్యక్రమం వడ్లపూడి జబెజ కమ్యూనిటీ హాల్లో మండల అధ్యక్షులు అశోక్ చేబ్రోలు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు పరశురాం రాజు పాల్గొన్నారు. వక్తలుగా విజయ్ బాబు , రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జ్ కరణం రెడ్డి నరసింగరావు (కేఎన్ ఆర్)జిల్లా కార్యదర్శి సోం బాబు ,వెన్నా శ్రీరామమూర్తి



తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు. ప్రదాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు వికసిత్ భారత్ లక్ష్యంగా పని చేస్తున్న మోదీకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దామా సుబ్బారావు,మండల కమిటీ సభ్యులు కరణం వెంకటరావు , సురేష్ ,రూపాదేవి ,వాసు ,సంజీవరావు , శ్రీనివాసరావు ,కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



**గాజువాక , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** జగ్గు జంక్షన్ వద్ద ఉన్న అమరావతి వాకర్స్ పార్కులో ఫోర్ వీల్ టెక్నీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో పాల్గొన్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి పాల్గొని ఇటువంటి సేవా కార్యక్రమాలను చేస్తున్న అసోసియేషన్ ను అభినందించారు.

## పాల్తేరు గ్రామంలో కోటమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



**పాయకరావుపేట , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** పాయకరావుపేట మండలం పాల్తేరు గ్రామంలో కోటమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు శంకుస్థాపన చేశారు. రాంబాబు చెరువులో ఉన్న అమ్మవారి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు.పండితుల ఆధ్వర్యంలో శాస్త్రానుసారంగా జరిగిన ఈ కార్యక్రమంలో పాల్తేరు తలుపులమ్మ దేవస్థానం ధర్మకర్త దేవవరపు వెంకట్రావు ,మాజీ ఎంపీటీసీ కొమ్మిరెడ్డి సత్తిబాబు ప్రభావతి,కొమ్మిరెడ్డి బుల్లియ్య,కీర్తి నారాయణరావు, కొమ్మిరెడ్డి అంజి,దేవవరపు నర్సింగరావు ,దేవవరపుబుల్లి బాబు,కీర్తి గోవిందు,కర్రి రామారావు,కొమ్మిరెడ్డి సుబ్బా రావు,కొమ్మిరెడ్డి రాము, కొమ్మిరెడ్డి రాజు,కొమ్మిరెడ్డి దివాణం,కొమ్మిరెడ్డి బాబ్జి,కొమ్మిరెడ్డి చెల్లన్న,కొమ్మిరెడ్డి నాగేశ్వర రావు,కొమ్మిరెడ్డి ఈశ్వరరావు , కొమ్మిరెడ్డి ఎల్లారం,రెడ్డెం రంగయ్య మరియు గ్రామ పెద్దలు ,రైతులు,మహిళలు పాల్గొన్నారు.

## పదవీకాలం ముగిసిన సర్పంచులకు, ఉప సర్పంచ్లకు సత్కారం



**మునగపాక , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** మండలంలో గల మూలపేట సర్పంచ్ బీ శెట్టి గంగప్పల నాయుడు, వెంకటాపురం సర్పంచ్ సుందరపు నీలకంఠ స్వామి, వెంకటాపురం ఉపసర్పంచ్ బొమ్మిడాపల్లి శ్రీను, మూలపేట పంచాయతీ ఉప సర్పంచ్ మొల్లేటి దేవి చంద్ర పదవీకాలం ఐదు సంవత్సరాలు ముగిసిపోవడంతో శ్రీరామ యూనియన్ ఆధ్వర్యంలో వీరిని ఘనంగా సత్కరించారు. పదవీకాలం ఐదు సంవత్సరాలు అంకితభావంతో గ్రామాల అభివృద్ధి కోసం విశేషంగా కృషిచేసిన వీరికి మాజీ ఎంపీపీ కోయిలాడ వెంకట్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు మద్దాల వీరి నాయుడు, పి.భాగేశ్వరరావు, దాడి రమణ బాబు, బొడ్డేడ జగ్గారావు, ఆడారి కాశీ రావు పలువురు పాల్గొన్నారు.

## నేడు జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ను సద్వినియోగం చేసుకోవాలి

**అరకులోయ , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం అరకులోయలో గల మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందుప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ఎస్ )నిర్వహించబడుతుందని ఇంచార్జ్ ఎంపీడీవో ప్రసాద్ అన్నారు. ఆదివారం విలేకరులకు ఓ ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడిన ఆయన సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగును.ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరు అవ్వాలని ఇన్చార్జి ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. ప్రజలకు సూచన మండల ప్రజలు తమ వ్యక్తిగత లేదా గ్రామ సమస్యలపై అర్జీలను ఈ వేదిక ద్వారా సమర్పించి సమస్యపరిష్కారంపొందవచ్చన్నారు.అన్ని విభాగాల అధికారులు ఎటువంటి మినహాయింపు లేకుండా నిర్ణీత సమయానికి కార్యాలయానికి హాజరై ప్రజలనుండిఫిర్యాదులను స్వీకరించాలని మండలానికి చెందిన సంబంధిత అధికారులను ఆదేశించామన్నారు. ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదికకు సంబంధిత అధికారులు హాజరు కాకపోవునట్లయితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

### అనకాపల్లి నూకాంబిక అమ్మవారి దర్శనానికి

# పోటెత్తిన భక్త జనం



**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే క్యూలైన్ల లో భక్తులు బారులు తీరారు. ముడుపులు, మొక్కుబడిలు సమర్పించేందుకు తరలివచ్చిన వేలాది భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిచాయి. మాజీమంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర జాతర మహోత్సవాల్లో భాగంగా నాల్గొవ ఆదివారం ఆధికసంఖ్యలో అమ్మవారి దర్శనానికి భక్తులు తరలివచ్చారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వారు అలయ సమీపంలో వంటవార్పు చేసుకొని అనంతరం అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. క్యూలైన్ లో భక్తులకు





త్రాగునీరు,పిల్లలకు పాలు, పంపిణీ చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అలయ కమిటీ తగు జాగ్రత్తలు చేపట్టింది.

ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), దేవదాయ ధర్మదాయ సహా కమిషనర్, ఈఓ యాళ్ళ శ్రీధర్, ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవి కుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాంద్రేగుల రాజారావు , మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వడ్డాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్ర వరపు సంతోషి కుమారినాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేటలో శ్రీకృష్ణ ఆలయ వార్షికోత్సవ వేడుకలు నేడు

**దేవరాపల్లి ,ఏప్రిల్ 12 (మనసులో మాట) :** మండలంలోని నాగయ్యపేట పంచాయితీ శివారు సీతంపేట గ్రామంలో వెలసియున్న శ్రీకృష్ణ ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని, మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. స్వామివారిని దర్శించుకునేందుకు గ్రామంలోని భక్తులతో పాటు, చుట్టుపక్కల ఉన్న గ్రామాల భక్తులు స్వామివారిని దర్శించి కృపకు పాత్రులు కాగలరని వారు ఆకాంక్షించారు.



## అధికారుల దాష్టికం..సూడదికొండలో దళిత మహిళ ఇల్లు నేల మట్టం

**- పేదింటిపై బుల్డోజర్..పెద్దల అక్రమాలపై మౌనం ఎందుకో**
**- న్యాయం కోసం కన్నీటి పోరాటం**
**- కలల సౌధం నేలమట్టం కావడం మనస్థాపానికి గురై ఆత్మహత్యానికి ప్రయత్నం**

**పలాస , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని సూదికొండలో జరిగిన ఇల్లు కూల్చివేత ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. సర్వే నంబర్ 49లో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వెనుకభాగంలో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలంలో ఓ నిరుపేద దళిత మహిళ కింతాడ దేవి కాయ కష్టం చేసి పైసా పైసా కూడబెట్టి, కొంతవరకు అప్పుచేసి గూడు కట్టుకునే ప్రయత్నం చేసింది. ఈ నిర్మాణాన్ని అక్రమమంటూ ఆలయ కమిటీ సభ్యులు ఫిర్యాదు చేయడంతో మున్సిపాలిటీ, రెవెన్యూ అధికారులు పలుమార్లు అక్కడికి చేరుకుని పనులను ఆపాలని ఆదేశించారు. ప్రతి సారి ఆమె వేడుకున్నా, కొంతకాలం వెనుదిరిగిన అధికారులు చివరికి కఠిన నిర్ణయం తీసుకు



న్నారు. పోలీసులు భద్రత నడుమ రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది జేసీబీతో అక్కడికి చేరుకుని నిర్మాణాన్ని కూల్చివేశారు.

తాను తెచ్చిన పత్రాలు చూపిస్తానని, కనీసం పునాదిని కూల్చొద్దని కన్నీళ్లు పెట్టుకుని వేడు కున్నా ఎవ్వరూ పట్టించుకోలేదని స్థానికులు చెబుతు న్నారు. భర్త లేని ఒంటరి మహిళగా, అంగవైకల్యంతో బాధపడుతున్న చిన్నారిని పోషిస్తూ కూలి నాలి చేసి జీవనం సాగిస్తున్న తను ఇప్పుడు ఎక్కడికి వెళ్లాలంటూ



కింతాడ దేవి లబోదిబోమం టోంది. సుమారు ఐదు లక్షల రూపా యల వరకు ఖర్చు చేసి కట్టుకున్న గూడు క్షణాల్లో మట్టిపాలు కావ డంతో ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. "పలాసలో డబ్బున్న పెద్దోళ్లు భూములు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు... వాళ్లపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు? పేదలంటే అంత చులకనా?" అంటూ బాధితురాలు అధికారులను నిలదీసిం ది. ఈ నేపథ్యంలో దళిత సం ఘాలు బాధితురాలికి అండగా నిలుస్తూ, ఆమెకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కలల సౌధం కావడంతో మనస్థాపానికి గురై శుక్రవారం ఆమె ఆత్మహత్యకి ప్రయత్నిం చింది. స్థానికు లు అది గమనించి తక్షణమే పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తర లించారు. ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతుంది. ఈ విషయమై దేవి స్పందిస్తూ అధికారులు మాత్రం ఎటువంటి చలనం లేద ని, తాను ప్రాణంవిడిచి పెడతాను గాని నిర్మాణం పనులు పూర్తి చేస్తానని తెలిపింది.



# పాత బగ్గాంలో సూర్య ఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకం ప్రారంభం

**ఈ పథకంలో 25 ఏళ్లు కరెంటు బిల్లుల భారం ఉండదు..జిల్లాలో పలు సబ్‌స్టేషన్లు మంజూరు : మంత్రి కొండపల్లి శ్రీనివాస్**



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 :** ఎస్సీ, ఎస్టీలకు మెరుగైన జీవన విధానం ఇవ్వడం, వారి ఉన్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గజపతినగరం మండలంలోని పాత బగ్గాం గ్రామంలో పీఎం సూర్య ఘర్ ముఫ్తీ బిజిలీ యోజన ( ఎస్సీ, ఎస్టీ సోలరైజేషన్ ఉత్సవ్ ) కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ సూర్య ఘర్ పథకం ద్వారా కూటమి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సోదరులకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ పేనల్స్‌తో పాటు ప్రతి నెలా అదనంగా రు. 200 కూడా ఇస్తుందన్నారు. ప్రతి ఒక్క ఎస్సీ, ఎస్టీ సోదరులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని.. తొలి విడతలో రు. 170 కోట్లతో 15,018 లబ్ధిదారులకు ఈ పథకం వర్తింపజేస్తున్నామని.. 30.04 మెగా వాట్ల కరెంట్ ఈ రోజు జిల్లాలో ఉత్పత్తి చేస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మెరుగైన విద్యుత్ అందించాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆదేశాలతో విజయనగరం జిల్లాలోనే ఈ పథకం కోసం ఈ స్థాయిలో ఖర్చు చేస్తున్నారని.. గజపతినగరం నియోజకవర్గంలో 8535 ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులు ఉంటే 2170 మందిని ఈ పథకం ద్వారా ఎంపిక చేశామని మంత్రి చెప్పారు.విద్యుత్ ఉత్పత్తి పెంచుకుంటేనే యూ నిట్ కాస్ట్ తగ్గుతుందని.. విద్యుత్ ఉత్పత్తి పెంచుకునేందుకు ఎస్సీ, ఎస్టీ సోదరులతో పాటు మిగిలిన వారు కూడా ఈ పథకం ఉపయోగించుకోవాలన్నారు. ఈ పథకంలో మొత్తం 1.95 లక్షల్లో 78 వేలు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తోందని.. మిగిలిన మొత్తం కూడా 5 - 20 ఏళ్లలో 6 % ఇంట్రస్ట్‌తో ఎప్పుడైనా తీర్చుకునే వెసు లుబాటు కల్పిస్తోందని మంత్రి కొండపల్లి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గారు ఎంతో ముందు చూపుతో ఈ పథకం తీసుకువచ్చారని.. సూర్య ఘర్ ఏర్పాటు చేసుకున్న వారికి మరో 25 ఏళ్లు కరెంటు బిల్లులు భారం ఉండదన్నారు.

**గత ప్రభుత్వంలో విద్యుత్ వ్యవస్థ అస్తవ్యస్థం :**

ఇక గత ప్రభుత్వం అస్తవ్యస్త విధానాలతో యూనిట్ రు. 15 కు కొని ప్రజలపై సర్‌చార్జీల పేరుతో అధిక బిల్లుల మోపారని మంత్రి విమర్శించారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లోనూ లో ఓల్టేజ్ సమస్యతో ప్రజలు నానా ఇబ్బందులకు గురయ్యారని.. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే గజపతినగరం నియోజకవర్గంలో రు. 3 కోట్లతో 130 కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతో పాటు మరో రు. 3 కోట్లతో ఎలక్ట్రికల్ పోల్స్ కూడా మార్చుతు న్నామని మంత్రి చెప్పారు. అలాగే రాష్ట్రంలో 12 గిగావాట్ల విద్యుత్ కోసం ఈ రోజు ఎం వోయూ కూడా కుదుర్చుకుంటున్నట్టు మంత్రి పేర్కొన్నారు. జిల్లా కేంద్రం విజయనగరంలో తీవ్రమైన లో ఓల్టేజ్ సమస్య ఉన్నా గత ప్రభుత్వం ఏనాడు పట్టించుకోలేదని.. కూటమి ప్రభుత్వం వచ్చాక స్థానిక ఎమ్మెల్యే అతిథి గజపతిరాజు గారితో కలిసి చంద్రబాబు గారి దృష్టికి ఈ సమస్య తీసుకువెళ్లి రు. 180 కోట్లతో సబ్‌స్టేషన్ తీసుకువచ్చినట్టు మంత్రి చెప్పారు. అలాగే గజపతినగరం నియోజకవర్గంలోని బొండపల్లి మండలంలో ఒక సబ్‌స్టేషన్‌తో పాటు నెల్లిమర్ల నియోజకవర్గంలో మరో రెండు సబ్‌స్టేషన్లు కూడా ఏర్పాటవుతుండడం కూటమి ప్రభుత్వ పాలనకు నిదర్శనం అన్నారు. గజపతినగరం జనసేన ఇన్‌చార్జ్ మర్రాపు సురేష్, ఏఎంసీ చైర్మన్ గోపాలరాజు, గజపతినగరం మండల టీడీపీ అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి, ఆంధ్రా రిజర్వాయర్ ఛైర్మన్ కోడి సతీష్‌కుమార్, పీఏసీఎస్ లెంక బంగారు నాయుడు, క్లస్టర్ ప్రదీప్‌కుమార్, గోవింద, నారాయణ అప్పలనాయుడు, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తెదేపా సీనియర్ నాయకులు కోరాడ శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు



**మల్కాపురం , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** పారిశ్రామిక ప్రాంతం పశ్చిమ నియోజకవర్గం 58 వ వార్డు అధ్యక్షులు, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, విశాఖ జిల్లా కళింగ వైశ్య సంఘ అధ్యక్షులు, కోరాడ శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆయన ఆధ్వర్యంలో కోరమండల్ గేటు వద్ద గల అన్నా క్యాంటీన్ సము దాయంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్ర మానికి పశ్చిమ నియోజకవర్గ శాస నసభ్యులు, ప్రభుత్వ విప్ గణబాబు విచ్చేసి ముందుగా కేకును కట్ చేసి శ్రీనివాస రావుకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి అనం తరం చలివేంద్రాన్ని ప్రారంభించి పాదాచారులకు శీతల పానీ యాల ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కోరాడ శ్రీనివాస రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎస్. రాయవరం ఎస్ఐ గా బాధ్యతలు చేపట్టిన రమేష్



**ఎస్. రాయవరం , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** ఎస్. రాయవరం పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ గా జె రమేష్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. అడ్డురోడ్డు సర్కిల్ కార్యాలయంలో సి ఐ రామకృష్ణను ఆయన మర్యాద పూర్వకంగా కలిసారు. ఇక్కడ పనిచేసిన విభీషణ రావు అనకాపల్లికి బదిలీఅయ్యారు. కోట ఉరట్ల ఎస్ ఐగా విధులు నిర్వహిస్తున్న రమేష్ ను ఎస్. రాయవరంకు బదిలీచేయటంతో ఆయన బాధ్యత లు స్వీకరించారు.

# బొద్దేటి ఆకుకూర (కొల్యారి సార్) తో ఆరోగ్యానికి మంచి పోషకాహారం



**అరకులోయ , ఏప్రిల్ 12 (మనసు లో మాట) :** విశాఖ ఉమ్మడి జిల్లా పాడేరు ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రత్యేక స్థానిక ఆకు కూరగా ప్రసిద్ధి చెందిన కొల్యారి సాగ్( బొద్దేటి ఆకుకూర) ప్రస్తుత సీజన్లో గ్రామీణ ప్రజల ఆహారంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఏజెన్సీ ప్రాంతంలో ప్రకృతి సహజంగా పెరిగే ఈ ఆకుకూర రుచికరంగా ఉండటమే కాకుండా పుష్కలమైన పోషక విలువలు కలిగి ఉండడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుస్తుందని స్థానిక ప్రజలు చెబుతున్నారు. అయితే ఏప్రిల్,మే జూన్ నెలలో అప్పుడప్పుడు వర్షాలు కురుస్తుండడం వల్ల ఆదివాసి గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేకమైన స్థానిక ఆకు కూరగా ప్రసిద్ధి చెందిన కొల్యారి సాగ్ (తెలుగులో బొద్దేటి ఆకుకూర) ప్రస్తుతం గ్రామీణ ప్రజల ఆహారంలో కీలక పాత్ర పోషిస్తోందనడం లోఅతి శయోక్తిలేదు. ఏజెన్సీప్రాంతంలోప్రకృతి సహజంగా పెరిగే ఈ ఆకుకూర రుచికరంగా ఉండటమే కాకుండా, పుష్కలమైన పోషక విలువలు కలిగి ఉండడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందనిస్థానికులు చెబుతున్నారు. ప్రతి గ్రామంలో సులభంగా లభించే బొద్దేటి ఆకుకూరను సాధారణంగా ఎండాకాలంలో కొద్దిగా వర్షం పడిన తర్వాత ఎక్కువగా సేకరిస్తారు. అయితే కొన్ని ప్రాంతాల్లో సంవత్సరం పొడవునా కూడా ఇది కనిపిస్తుంటుంది .అడవుల్లో సహజంగా పెరిగే ఈ చెట్లను గిరిజన మహిళలు సేకరించి, ఇంటి వంటల్లో విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ఆకుకూరతో వేపుడు వంటి వివిధ రకాల వంటకాలు తయారు చేస్తారు. పోషకాహార నిపుణుల ప్రకారం, బొద్దేటి ఆకుకూరలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. ఈ ఆకుకూర శరీరానికి అవసరమైన పోషకాలను అందించిరోగ నిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా రక్తహీనత, జీర్ణ సమస్యలు, బలహీనత వంటి సమస్యలను తగ్గించడంలో ఈ ఆకుకూర ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.అలాగే, సహజ ఔషధ గుణాలు కలిగి ఉండడం వల్ల గ్రామీణ ప్రజలు దీన్ని ఆరోగ్య పరిరక్షణలో భాగంగా భావిస్తున్నారు. ఇటీవల పట్టణ ప్రాంతాల్లో కూడా సహజ ఆహారాలపై ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో,ఈ తరహా అడవి ఆకు కూరలకు మంచి గిరాకీ ఏర్పడుతోంది. గిరిజన ప్రాంతాల్లో లభించే బొద్దేటి ఆకుకూరను మార్కెట్‌కు తీసుకెళ్లి అమ్మితే మంచి ఆదాయం పొందే అవకాశాలు కూడా ఉంటు న్నాయి. దీంతో స్థానిక ఆదివాసీ గిరిధ నులు సేకరించి ఆర్థికంగా లాభపడే పరిస్థితి ఏర్పడుతోంది .ప్రకృతితో మమేకమై జీవించే గిరిజనుల ఆహార సంస్కృతిలో బొద్దేటి ఆకుకూర ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ఆరోగ్యానికి మేలు చేసే ఈ సహజ సంపదను సంరక్షించుకోవడం తద్వారా భవిష్యత్ తరాలకు అందించడం ప్రాముఖ్యం నిపుణులు సూచిస్తున్నారు.

## 16 నుంచి మే 31 వరకు జనగణన

**దుంబ్రిగుడ , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** 2027 జనగణన లో భాగంగా మొదటి దశ ఇండ్ల జాబితా ఈనెల 16 నుంచి మే 31 వరకు జనగణన, సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్న ట్లు స్థానిక తహసిల్దార్ త్రివేణి ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు.

స్థానిక మండలంలో 92 మంది ఎన్యుమరేటర్స్ కు, 18 మంది సూపర్వైజర్లకు స్థానిక మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలు మూడు బ్యాచ్ లుగా తొమ్మిది రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. వీరికి ఫీల్డ్ ట్రైనర్లు ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. మొదటి సారి అంత డిజిటల్ మోడ్ లో జరుగుతుందని 33 ప్రశ్నలకు గాను ప్రజల నుండి సమాచారం సేకరిస్తారు అన్నారు. మండల ప్రజలందరూ సహకారం అందించాలని ఆమె కోరారు.

## రెవెన్యూ సమస్యల కోసం ప్రత్యేకంగా 'రెవెన్యూ క్లినిక్'

**1100 కాల్ సెంటర్ ద్వారా కూడా ఫిర్యాదులు : జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి**



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 :** జిల్లా ప్రజల సమస్యలను త్వరి తగతిన పరిష్కరిం చేందుకు సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కలెక్టరేట్ ఆడిటోరియంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి అధికారులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని నేరుగా ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తారని పేర్కొన్నారు. దరఖాస్తులో పేరు, చిరునామా, ఫోన్ నంబర్ స్పష్టంగా ఉండాలి. సమస్యకు సంబంధించిన పూర్తి ఆధారాలను జతపరచాలి .పాత రశీదు: గతంలో ఫిర్యాదు చేసిన వారైతే, దానికి సంబంధించిన పాత అర్జీ రశీదును తప్పనిసరిగా తీసుకు రావాలి. అర్జీ స్థితిగతులను తెలుసుకోవడానికి ప్రభుత్వం సౌకర్యం కల్పించింది. పరిష్కారం తర్వాత నోటీసులు/ఎండార్స్‌మెంట్లు వాట్సాప్ మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపబడతాయి.కలెక్టరేట్‌కు రాలేని వారు 1100 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయడం ద్వారా లేదా meekosam.a p.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చు. అలాగే సమీపంలోని మండల, మున్సిపల్ కార్యాలయాల్లో కూడా దరఖాస్తులు అందజేయవచ్చు.భూ సమస్యల కోసం ప్రత్యేకంగా 'రెవెన్యూ క్లినిక్':ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో 'రెవెన్యూ క్లినిక్' నిర్వహించబడుతుంది. ముగ్గురు ఆర్డీవోలు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లు మరియు వీఆర్వోలు తమ వద్ద ఉన్న రికార్డులతో ఈ క్లినిక్‌కు హాజరవుతారు.రైతులు తమ భూ వివాదాలు, మ్యుటేషన్లు లేదా ఇతర రెవెన్యూ సమస్యల కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## మొక్కలు నాటి పర్యావర్నాన్ని కాపాడాలి



**గాజువాక , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** నడుపూరు రామాలయ ప్రాంగణంలో రామాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పిసిసి అధికార ప్రతినిధి జెర్రిపోతుల ముత్యాలు పాల్గొని మొక్కలు నాటారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గాజువాక నియోజక వర్గంలో నడుపూరు రామాలయంకు ఒక ప్రత్యేకత ఉంది, ఇక్కడ ఏకార్యక్రమం చేసిన అంగ రంగ వైభవంగా జరుగుతోంది. మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామాలయ ఉత్సవ కమిటీ సభ్యులు సియ్యద్రి అప్పారావు, పప్పల నరసింగరావు, పప్పల నారాయణ రావు, ఏర్ని నాయుడు, శనివాడ వీరారావు, ఆదినారాయ, యలమంచిలి సన్యాసిరావు పాల్గొన్నారు.

# పతివాడలో 29 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం

### నూతన పాఠశాల భవనం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగ మాధవి

**నెల్లిమర్ల , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చొరవతో ' ఎస్ ఎం ఎస్ ' కంపెనీ సి ఎస్ ఆర్ నిధులతో పాఠశాల నిర్మాణం. విద్య, మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పతివాడ పంచాయతీలో ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు.

**ఎస్ఎంఎస్ కంపెనీ సి ఎస్ ఆర్ నిధులతో పాఠశాల భవనం:**

విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే సంకల్పంతో, ఎమ్మెల్యే గారి ప్రత్యేక చొరవతో ఎస్ ఎం ఎస్ కంపెనీ వారి సి ఎస్ ఆర్ నిధుల సహకారంతో నిర్మించనున్న నూతన పాఠశాల భవనానికి ఆమె శంకుస్థాపన చేశారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతగా విద్యా రంగానికి సహకరించిన కంపెనీ యాజమాన్యానికి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

**జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్ అప్రోచ్ రోడ్డు ప్రారంభం:**





సుమారు రూ. 7 లక్షల వ్యయంతో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్రోచ్ రోడ్డును ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. దీనివల్ల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు రవాణా సౌకర్యం సులభతరం కానుంది.

**శ్మశాన వాటిక అప్రోచ్ రోడ్డు ప్రారంభం:**

గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న శ్మశాన వాటిక దారి సమస్యను పరిష్కరిస్తూ, రూ. 22 లక్షల నిధులతో పూర్తి చేసిన అప్రోచ్ రోడ్డును కూడా ఆమె నేడు ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పతివాడ పంచాయతీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, ప్రభుత్వ నిధులతో పాటు పారిశ్రామిక సంస్థల సహకారాన్ని కూడా నియోజకవర్గ అభివృద్ధికి మళ్లించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పతివాడ గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలు, జనసేన పార్టీ నాయకులు కోట్ల రఘు, ఎస్ ఎం ఎస్ కంపెనీ ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఎన్డీయే కూటమి నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మానవత్వం పరిమళించే





**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 :** మానవ సంబంధాలన్ని ఆర్థిక సంబంధాలు అవుతున్న తరుణంలో…వృద్ధాప్యం… అంటే చాలామందికిని దూరం చేసే ఒక జీవనప్రయాణ క్షణం. అనేక అనుభవాలను సంపాదించుకున్న వారికి చివరి ఆదరణలేక సరైన ఆదాయం లేక ఇంట్లో మూలన ఉన్న చీపురుకట్టలా…లేదా చెత్త బుట్టలా..కుక్కిమంచంమీద పడుకున్న పరిస్థితి దాపురిస్తుంది. కొందరికి శక్తి సామర్థ్యాలున్నా ఆదాయ మార్గాలు ఉండవు. ఏదో ఒక చిన్న ప్రేవేటు…కంపెనీలో లేదా బట్టల దుకాణాల్లో పనిచేసి…పదవివిరమణ చేసిన తర్వాత వారి బతుకు అగమ్యగోచరమైపోతుంది.

ఫింఛన్లు ఉండవు. మరి వారిని ఆదరించేవారు లేక కొందరు వృద్ధాశ్రమాలకు వెళ్ళిపోతుంటారు. కానీ..అలాంటి వారిని నేనున్నానని కాస్త శక్తిసామర్థ్యాలుండి కేవలం ఇళ్ళను..లేదా చిన్నచిన్న కంపెలలో సెక్యూరిటీ గార్డులుగా వారికి ఉపాధి కల్పిస్తూ..వారి కటుంబాలలో పేదవారికి ఆర్థిక సహాయం చేసే వారు ఉన్నారంటే ఆశ్చర్యం కల్గుతుంది. కావాలంటే స్టార్ సెక్యూరిటీ సర్వీసెస్ అధినేత జి.జి. కుమార్, వారి సతీమణ జాబితలను చూస్తే తెలుస్తుంది. 2017లో దానిని స్థాపించి నిరుపేద , బడుగు, బలహీన వర్గాల వృద్ధులకు ఆసరాగా నిలిచారు. 60 ఏళ్ళు దాటిన వారికే అందులో అవకాశం. పదేళ్ళగా సుమారు 4000 వేల మందికి ఉపాధి కల్పించడమే కాకుండా వారి కుటుంబంలో ఉన్న కష్టాలను, ఇబ్బందులకు కూడా అవసరమైన ఆర్థిక సాయం అందిస్తున్నారు. వారి దగ్గర పనిచేసే ఏవరికి కష్టం వచ్చినా మేమున్నాం అని… వారు వనిచేసే ప్రాంతం నుంచి జీతాలు రాక పోయినా…ప్రతినెల ఒకటవ తారీఖు జీతాలు ఇస్తారు. అలాగే వారి పిల్లల చదువులకు ట్రిబుల్ ఐటి లాంటి ఉన్నత చదువులకు కూడా సాయం చేస్తున్నారు. ఈరోజు వారి నూతన కార్యాలయ భవన గృహప్రవేశం సందర్భంగా మీడియా ముందు వారి వివరాలు అందజేశారు. అలగే పనిచేసే సిబ్బందికి నూతన వస్త్రాలు బహూకరించారు. …ప్రార్థించే పెదవుల కన్నా..సాయం చేసే చేతులే మిన్న అని రుజువు చేశారు.

## అసంపూర్తిగా ఆశ్రమ పాఠశాల ప్రహరీ



**డుంబ్రిగుడ , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** మండలంలోని కించుమండ గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల ప్రహరీ గోడ సుమారు గత రెండేళ్ల నుంచి అసంపూర్తిగా మిగిలిపోయింది. విద్యార్థుల కు సౌకర్యంగా ఆ పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. అయితే సుమారు గత మూడేళ్ల క్రితం ప్రహరీ నిర్మాణ పనులను ప్రారంభించి కొంతవరకు పూర్తిగా నిర్మించి, మరికొంత భాగం పిల్లర్స్ దశ వరకు నిర్మించి వదిలేశారు. సుమారు గత రెండేళ్ల నుంచి పనులు నిలిచిపోవడంతో ప్రహరీ నిర్మాణం అసంపూర్తిగా దర్శనమిస్తుంది. ఆ పాఠశా లకు పూర్తిస్థాయిలో ప్రహరీ సౌకర్యం లేకపో వడంతో బయట వ్యక్తులు, మూగ జీవాలు లోపలకు చొరబడి వెళ్తున్నాయని దీంతో విద్యార్థులు పలు ఇబ్బందులకు గురవుతు న్నారని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. అసంపూర్తిగా ఉన్న ప్రహరీ నిర్మాణం పూర్తిగా చేయాలని కోరుతూ ఆ గ్రామస్తులు పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటివరకు పూర్తిస్థాయిలో నిర్మాణం జరగడంలేదని పలువురు అంటున్నారు. తక్షణమే ఉన్నత అధికారులు స్పందించి అసంపూర్తిగా ఉన్న ప్రహరీ నిర్మాణం పూర్తి చేసి విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లితండ్రులు స్థానికులు కోరుతున్నారు.

### పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

# ఆకర్ష ఖేల్ కూద్ కార్యక్రమం



**యలమంచిలి టౌన్ , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చుట్టుపక్కల ఐదు గ్రామాలకు సంబంధించిన పిల్లలందరికీ అనగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పిల్లలందరికీ ఆదివారం నాడు ప్రధానోపాధ్యాయురాలు ఉమామహేశ్వరి అధ్యక్షతన ఆకర్ష...ఖేల్ కూద్ పేరుతో ఐదు సంవత్సరాలు నుండి 14 సంవత్సరాల వయసున్న విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలకు ఆకర్షించే విధంగా పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులందరికీ ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి మెడల్స్ బహూకరించి వారికి అల్పాహారాన్ని అందించి మజ్జిగ పంపిణీ చేశారు. పెద్దపల్లి గ్రామంలో మొట్టమొదటిసారిగా జరిగిన ఈ ఆటల పోటీలకు అనేక ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న సుమారుగా 200 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. వారంతా ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సౌకర్యాలు విద్యా విధానము ఆటపాటలు తదితర అంశాలన్నింటినీ గురించి తెలుసుకొని పాఠ శాలలో జాయిన్ అవ్వడం కోసం ఎంతో ఆసక్తిని కనపరిచారు. ఒక వినూత్న ఆలోచన తో ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం లో పాఠశాల ఆంగ్ల ఉపాధ్యా యులు జి ఎస్ చక్రవర్తి, ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు వై సత్య రావు, వేలంగి రాణి, అరుణ, పాల్గొన్నారు. తులసి రావు ఎంతో చక్కగా ఆట పాటలన్నింటినీ నిర్వహించా రు. విద్యార్థులంతా ఆది వారం నాడు ఆటపాటలతో ఆనందించి అల్పాహారాన్ని తిని మజ్జిగ తాగి ఈ పాఠశాలలోనే చదువుతాము అంటూ ఆసక్తిని కనపరుస్తూ ఎంతో ఆనందంగా వారి ఇళ్లకు వెళ్లారు.



# పసలమ్మ గుడి అభివృద్ధికి శంకుస్థాపన

**దేవరాపల్లి , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** మండల కేంద్రంలో హనుమాన్ యూత్, రియల్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గ్రంధాలయ సమీపంలో ఉన్న పసలమ్మ తల్లి గుడి అభివృద్ధి పనులకు గ్రామ పెద్దలు ఆదివారం శంకుస్థాపన (భూమి పూజ ) చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు రాజేశ్వరి దంపతులు, డాక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు, వరదపు రెడ్డి లలితా నాయుడు , గ్రామ పురోహితులు లక్ష్మీపతి శర్మ , వెచ్చ రమేష్ , గొర్లె సన్యాసినాయుడు (ఫాస్టఫుడ్ నాయుడు), వాలేటి నాగరాజు, మాజీ సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, గుల్లిపల్లి మురళి కృష్ణ, బంధం అప్పలరాజు, సోమిరెడ్డి పేరు నాయుడు, దీవి శంకరరావు, కొల్లి సురేష్, కొల్లి ఈశ్వరరావు, సబ్బవరపు మాలిబాబు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడు పంచాయతీ వీధిలో గల రామాలయంలో ఏకాదశి పూజలు


### - ఆలయ ప్రధాన అర్చకులు రేజేటి సత్యనారాయణ

**మునగపాక , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** శ్రీ పరాభవనామ సంవత్సరం ఉత్తరాయణం, వసంత రుతువు, చైత్రమాసం కృష్ణపక్షం, బహుళ ఏకాదశి సోమవారం మునగపాక గ్రామపంచాయతీ వీధిలో వేంచేసియున్న శ్రీ సీతారామ స్వామి వారి దేవాలయంలో, ఏకాదశి పూజ మీయొక్క గోత్రనామాలతో జరుపబడును. కావున తమరు కుటుంబ సభ్యుల సమేతంగా, దేవాలయమునకు వేంచేసి ఈ ఏకాదశి పూజలో పాల్గొని, స్వామివారిని దర్శించి, తీర్థప్రసాదాలు స్వీకరించవలసినదిగా శ్రీ సీతారామస్వామి దేవాలయం ప్రధాన అర్చకులు రేజేటి సత్యనారాయణ రాంబాబు తెలిపారు.

### వేగం కన్నా..ప్రాణం మిన్న..

# రోడ్డు ప్రయాణాల్లో తస్మాత్ జాగ్రత్త





- ట్రాఫిక్ నిబంధనలు పాటించండి
- ప్రయాణిస్తూ సెల్ ఫోన్లో వినియోగించవద్దు
- మద్యం సేవించి వాహనాలు నడపరాదు
- హెల్మెట్ లు తప్పనిసరి ధరించండి
- జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకోండి
- స్థానిక పోలీసులకు సహకరించండి
- ప్రమాదాలను నివారించడంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో అవసరం

**మల్కాపురం ( కే.ఉదయ్ కుమార్ ఏప్రియల్ 12 ( మనసులో మాట) :** రోడ్డు ప్రయాణాల్లో తగు జాగ్రత్తగా ప్రయాణించి ప్రమాదాల నుంచి బయటపడవచ్చు అంటూ పోలీసులు తగు సూచనలు ఇస్తున్నారు. కానీ వీటిని కొంతమంది యువతతో పాటు పలువురు అనుభవం ఉన్న వ్యక్తులు కూడా ఈ నిబంధన లను పెడచెవిన పెట్టడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా యువత ద్విచక్ర వాహనాలను అతివేగంతో ప్రయాణించడంతోపాటు మద్యం సేవించి, విపరీతమైన ధ్వనులతో పాదాచారులకు ఇబ్బంది కలిగించే విధంగా వాహనాలను నడుపుతూ పలు ప్రమాదాల కు గురి అవుతున్నారు. ఇదే కాకుండా కనీసం 18 సంవత్సరాలు నిండకుండానే యువత ద్విచక్ర వాహనాలపై ఫీట్లు చేస్తూ నడుపుతుం డడం చాలా బాధాకరం. దీంతోపాటు శిరస్రాణం (హెల్మెట్) ధరించకపోవడం అతివేగంతో ప్రయాణిం చడంతో ఎన్నో ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇన్ని జరుగుతున్నా యువతలో మాత్రం మార్పు రావకపోవడం చాలా బాధాకరం.

### ముందుగా తల్లిదండ్రుల్లో మార్పు రావాలి...

ముందుగా తల్లిదండ్రులు మైనర్లు అయినా తమ పిల్లలకు మారం చేస్తూ లక్షలు వెచ్చించి ద్విచక్ర వాహనం కొన్నానంటూ గొప్పలుచెప్పుకోవడం కాకుండా అది ఏవిధంగా వినియోగించాలి ప్రయాణిం చేటప్పుడు నిబంధన లు తప్పక పాటించి ప్రమాదాల బారిన పడకుండా హెల్మెట్లు ధరించి వెళ్లాలి అంటూ తమ తమ పిల్లలకు పూర్తి అవగాహన కల్పించి 18 ఏళ్లు నిండని వారికి వాహనాలు ఇవ్వకుండా చూసినట్లయితే ఈ ప్రమాదాల బారిని పడకుండా చూసుకోవచ్చు.

ఇలా పిల్లల తల్లిదండ్రులు పిల్లలను సరియైన దారిలో పెట్టకపోతే ప్రాణాలు కోల్పోయి చివరకు తల్లిదండ్రులకు పుత్ర శోకం మిగులుతుంది.

### మల్కాపురం ట్రాఫిక్ పోలీసుల సూచనలు...

మల్కాపురం ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు పిలుపునిస్తూ ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, సుఖమయంగా గమ్యస్థానానికి చేరుకోవాలని మద్యం సేవించి వాహనాలలో ప్రయాణాన్ని చేయరాదని అలా చేసిన వారిపై పోలీసు నిబంధనలు ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా కార్లలో ప్రయాణించేవారు కూడా సీట్ బెల్ట్ ను ధరించి సుఖమయ ప్రయాణం చేయాలని ముందుగా యువతలో మార్పు వచ్చే విధంగా విశాఖ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సీఐ షణ్ముఖరావు నేతృత్వంలో ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తున్నామని. ఈ తనిఖీల వల్ల కొంత శాతం ప్రమాదాలను బారిన పడకుండా అడ్డుకట్ట వేసామని "వేగం కన్నా ప్రాణం మిన్న" అని ఆయన తెలిపారు.

### ముత్యాలమ్మ జాతర

### ఏర్పాట్లపై అధికారుల సమావేశం నేడు

**చింతపల్లి , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** చింతపల్లి గ్రామదేవత శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. జాతర సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవడంపై పంచాయతీ కార్యదర్శు లు, మండల స్థాయి అధికారులు, జాతర నిర్వహక కమిటీ సభ్యులతో కీలక సమావేశం నిర్వహించనున్నారు. జాతర రోజుల్లో భారీగా భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్యం, తాగునీటి సదుపాయం, రాకపోకల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేకంగా చర్చించనున్నారు. ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండేలా అధికారులకు దిశానిర్దేశం చేయనున్నట్లు సమాచారం. ఈ సమావేశం సోమవారం 13వతేదీ మధ్యాహ్నం 2.30 గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో జరగనుంది. సంబంధిత అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరుకావాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సీతామహాలక్ష్మి తెలిపారు.

# రామతీర్థం 'కోదండరామ' విగ్రహాల నిమ్మజ్జనం

### - 13న కోటిపల్లిలో జలాధివాసం : ఈఓ వై శ్రీనివాసరావు



**నెల్లిమర్ల , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** రామతీర్థం కోదండరామస్వామి దేవస్థానానికి సంబంధించిన భిన్నమైన విగ్రహాల నిమ్మజ్జన కార్య క్రమంపై ఆలయ సహాయ కమిషనర్ వై. శ్రీనివాసరావు కీలక ప్రకటన విడుదల చేశారు. ఆగమ శాస్త్ర నియమాల ప్రకారం ఈ విగ్రహాలను పవిత్ర గోదావరి నదిలో నిమ్మజ్జనం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. నీలా చలం కొండపై భిన్నమైన కోదండ రామస్వామి వారి శిరస్సు (తల భాగం), సీతమ్మ, లక్ష్మణ స్వామి శిలా విగ్రహాలతో పాటు పాత లక్ష్మణ స్వామి విగ్రహాన్ని డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కోటిపల్లి గ్రామం వద్ద గల గోదావరి తీరంలో ఈ నెల 13న వైఖానస ఆగమ శాస్త్రం ప్రకారం 'జలాధివాసం' (నిమ్మజ్జనం) నిర్వహించబడుతుందని చెప్పారు. భక్తుల సెంటిమెంట్ ను గౌరవిస్తూ, ఈ ప్రక్రియను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు దేవస్థానం ఏర్పాట్లు చేసింది. 13న ఉదయం 6:00 గంటలకు రామతీర్థం దేవస్థానం నుండి విగ్రహాల ఊరేగింపు ప్రారంభమవుతుందని వెల్లడించారు. భజన కార్యక్రమాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి విగ్రహాలను కోటిపల్లికి తరలించనున్నట్లు చెప్పారు. ఈ పవిత్ర కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారి పట్ల తమ భక్తిని చాటుకోవాలని ఆలయ అధికారులను కోరారు.

మనసులో మాట

## కార్యకర్తల సంక్షేమమే టిడిపి లక్ష్యం : టిడిపి సమన్వయకర్త వెంకన్న చౌదరి



**పలాస , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** పలాస నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కర్త శ్రీ వెంకన్న చౌదరి వజ్రపుకొత్తూరు మండలం పెద్దబొడ్డపాడు, కొండవూరు, హుకుంపేట మంచినీళ్ల పేట గ్రామాలలో ఆదివారం పర్యటించి కార్యకర్తల సంక్షేమానికి పార్టీ బలోపే తానికి సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు,కార్యకర్తలుతో గ్రామాలలో జరిగిన అభివృద్ధి సంక్షేమం జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలలో అందరూ ఐక్యమత్యంగా పనిచేసే పార్టీ ప్రతిష్టకు ప్రణాళికలు వేసి ముందుకు వెళ్లాలని చెప్పారు. ఆయా మత్స్యకారపంచాయతీల సందర్శించి మత్స్యకారులు సమస్యలు వింటూ గ్రామ లో మిగిలిన అభివృద్ధి కార్యక్రమా ల కోసం చర్చించారు. అలాగే ఆయాగ్రామాల లో అభి వృద్ధి గూర్చి హామీ ఇచ్చారు .ఆయన దగ్గరకు వచ్చిన ఫిర్యాదు లను స్వీకరించి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ముఖ్య నాయకులు, అధ్యక్ష కార్యదర్శులు, యూనిట్ మరియు బూత్ కన్వీనర్లు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పీరకట్ల విటల్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రజా దర్బార్



**చోడవరం,ఏప్రిల్ 12 (మనసులో మాట):** స్థానిక శాసన సభ్యులు కలిదిండి సూర్య నాగ సన్యాసి రాజు తన కార్యాలయం లో ఆదివారం ప్రజా దర్బార్ నిర్వహించారు. నియోజకవర్గంలో ఉన్న పలు ప్రాంతాల్లో ఉన్నవారు తమకు న్యాయం చేయాలని, ప్రభుత్వ అందించే పథకాల ద్వారా సాయం చేయాలని వివిధ రకాలసమస్యలు ఎమ్మెల్యే రాజుదృష్టికి తీసుకురాగా ఆయన సాను కూలంగా స్పందించి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు .వారందించే వినతులు స్వీకరించి వాటి పరిష్కా రానికి ఆయా ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్ల నున్నట్టు తెలిపారు .కార్యక్రమంలోతెలుగుదేశంపార్టీ నాయకులుకార్యకర్త లు పాల్గొన్నారు .

## అక్రమంగా మట్టి తవ్వకాలు.. చోద్యం చూస్తున్న రెవిన్యూ అధికారులు



**చీడికాడ , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** మండలం లోని తంగుడిబిల్లి గ్రామంలో మరిడితల్లి గుడి సమీపంలో మట్టి అక్రమ రవాణా సాగుతోంది గత కొద్ది రోజులుగా జెసిబి ద్వారా ట్రాక్టర్లతో మట్టి రవాణా యథాచ్ఛిగా సాగు తుంది నిత్యం అదే మార్గంలో అధికారు లు రాకపోక లు సాగిస్తున్నప్పటికీ చూసి చూడనట్టు వ్యవహరిం చడంతో తమ వ్యాపారాలు సాగిస్తున్నారు అధికారులు దీనిపై దృష్టి పెట్టి అక్రమ మట్టి రవాణాను అడ్డుకోవాలని పలువురు కోరుచున్నారు

# పుట్టిన గడ్డకు మేలు కోసమే పల్లె ప్రతిభ కేంద్రాలు : విశ్రాంత డిఐజి సత్యనారాయణ



**రావికమతం, ఏప్రిల్ 12 (మనసులో మాట) :** పుట్టిన గడ్డకు మేలు చేసే లక్ష్యంతోనే పల్లె ప్రతిభ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని యూపీ క్యాడర్ విశ్రాంత ఐపీఎస్ అధికారి కిల్లాడ సత్యనారాయణ తెలి పారు కొత్తకోట సెయింట్ మేరీ పాఠశా లలో ఆదివారం పల్లె ప్రతిభ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ నర్సీపట్నం మండలం పాములవాకలో జన్మించిన తాను ఎం ఏ వరకు తెలుగు మీడి యంలో చదివి ఇంగ్లీష్ మీడియంలో సివిల్స్ పరీక్షల్లో పాల్గొని సీటు సాధించలేకపోయానని చెప్పారు. తెలుగు మీడియంలో సివిల్స్ పరీక్ష రాసి మొదటిసారి ఐపీఎస్ కు సెలెక్ట్ అయ్యానని తెలిపారు. ఇంగ్లీష్ భాష పై మోజుతో ఆర్థిక స్తోమత లేక పోయినా లక్షలు ఖర్చుపెట్టి కార్పొరేట్ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం లో విద్యార్థులను చదివించిన ఫలితం ఉ ండదని వెల్లడించారు. ఈ సూత్రాన్ని గ్రహించిన తాను డిఐజి స్థాయిలో పనిచేసి తన సొంత గడ్డ లో విద్యార్థులను దేశం గర్వించదగ్గ వారిగా తయారు చేయాలని నిర్ణయించుకున్నారు. దీనిలో భాగంగా కొత్తకోట, రోలుగుంట, మాకవరపాలెం గ్రామాల్లో పల్లె ప్రతిభ కేంద్రాలను ప్రారంభించమని చెప్పారు. ఈ కేంద్రాలలో ఐఐటి,నీట్, న్యాయ శాస్త్రం, బ్యాంకింగ్ రం గాలకు సంబంధించి ప్రవేశ పరీక్షకు ఆన్లైన్లో కోచింగ్ ఇచ్చే ఏర్పాటు చేశామన్నారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన ఫిజిక్స్ వాలా కోచింగ్ సెంటర్ తో ఈ కేంద్రాల్లో విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు పై కోచింగ్ కు ఒప్పందం చేసుకున్నా మని వివరించారు. ఈ కోచింగ్ కు అర్హులను ఎంపికకు నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో మొదటి 25 స్థానాలు సాధించిన విద్యార్థులకు పూర్తిగా ఉచితంగానే శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. తదుపరి విద్యార్థులకు మూడు నెలలకు 500 రూపాయలు ఫీజు నిర్ణయించా మన్నారు. ఫిజిక్స్ వాలా కోచింగ్ సెంటర్లో శిక్షణ తీసుకున్న తెలుగు విద్యార్థులు ఖచ్చితంగా సివిల్స్ కు ఎంపిక అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు . దసలవారీగా పల్లె ప్రతిభ కేంద్రా లను అనకాపల్లి జిల్లా మొత్తం విస్తరించాలని లక్ష్యంగా తీసుకు న్నామని వివరించారు. కొత్తకోట కేంద్రానికి సంబంధించి నిర్వహణ మొత్తం కొప్పు శ్రీనివాస రావు కు అప్పగించమని తెలి పారు. ఆన్లైన్ క్లాసులు సెయింట్ మేరీ పాఠశా లలో కొనసా గుతాయన్నారు.

## కాలువలు కబ్జా.. నిద్ర మత్తులో అధికార గణం

**ఆనందపురం , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** ఆనందపురం మండలం బంటుపల్లి వారి కల్లాలు పంచాయతీ పరిధిలో బీసీ కాలనీలో ప్రభుత్వ కాలువలను నాయ కుల చొరవతో ఆక్రమణలు జరుగుతు న్నాయని పలు ఆరోపణలు బలంగా వినిపిస్తు న్నాయి. ప్రభుత్వ స్థలాలను కాపాడవలసిన అధికారులు నిద్ర మత్తులో ఉన్నారా లేక ముడుపులు మాయలో ఉన్నారా అంటూ పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ స్థలాలను కాపాడవలసిన అధికారులు నిర్లక్ష కారణంగానే కాలువల కబ్జాలకు గురవుతు న్నాయని, నిర్మాణాలు వెనుక రాజకీయ హస్తం ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. వర్షాధార కాలువలు కబ్జాలకు గురైతే భావితరాలకు నీటిలో తెలియాడే ఇల్లు దర్శనమిస్తాయని అలా జరగకుండా ఉ న్నతాధికారులు ముందుగానే మేల్కొని వర్షాధార కాలువలను ప్రభుత్వ స్థలాలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# భక్తులకు, పర్యాటకులకు అవస్థలే




**రంపచోడవరం , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రానికి వెళ్లే భక్తులకు, పాపికొండల విహారయాత్రకు వెళ్లే పర్యాటకులకు ఇకనుండి అన్ని అవస్థలే.. పోలవరం ప్రాజెక్టు పనుల కారణంగా ప్రధాన రోడ్డును మూసి వేయ డంతో అందరూ అవస్థలు పడుతున్నారు.. అధి కారులు తీరు పై భక్తులు పర్యాటకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పోలవరం జిల్లా దేవీపట్నం మండలంలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయానికి విశేష సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుంది. అదే విధంగా ఇక్కడనుండి గోదావరి నదిలో పాపికొం డలు విహార యాత్రకు భారీ సంఖ్యలో పర్యా కులు వెళ్తుంటారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు పర్యాటకులకు ఇప్పుడు రోడ్డు మార్గం మూసుకుపోయింది. పాత అంగుళూరు గ్రామ సమీపంలో పోలవరం ప్రాజెక్టులు జరుగుతున్నాయని కారణంతో ఆ రోడ్డును అధికారులు మూసివేశారు. దీంతో ఇటువైపు వచ్చే వారంతా గోకవరం నుంచి ఇందుకూ రుపేట మీదుగా సుమారు 100 కిలోమీటర్ల ప్రయాణించి రావాల్సి వస్తుంది. ఏ పరిస్థితి కొనసాగితే అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులు పాపికొండలు విహారయాత్రకు వెళ్లే పర్యాటకులు సంఖ్య పూర్తిగా తగ్గిపో తుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తు న్నారు. పాపికొండల పర్యాటక ప్రాంతం కను మరు గయ్యే పరిస్థితి ఉంటుందని చెబుతున్నారు. విషయంలో ప్రభుత్వం కల్పించుకుని అమ్మవారి ఆలయానికి వెళ్లే మార్గాన్ని, కొండల విహారయాత్రికి వెళ్లే పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాల్సి ఉంది. విధంగా పర్యాటకులకు అవసరమైన వసతులు కల్పించాల్సి ఉంది.

# గ్రామ మహిళల ఆర్థిక సాయంతో సంకుదేవత ఆలయ పునర్నిర్మాణం

**అనంతగిరి , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** అల్లూరి జిల్లా అనంతగిరి మండలం వాలాసి గ్రామంలో 200 సంవత్సరాల చరిత్ర గల గ్రామదేవత సంకు దేవుడు ఆలయ నిర్మాణానికి గ్రామ మహిళల ఆర్థిక సాయంతో పునర్నిర్మాణము పనులు ప్రారంభిం చారు ఈ ఆలయ అర్చకుడు సిరిగంబోడం నాయుడు ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణపు పనులు చేపట్టారు నిర్మాణపు పనిలో అధిక సంఖ్య మహిళలు పాల్గొని శ్రమదానం రూపంలో యువతి యువకులు పాల్గొంటున్నారు గిరిజన ప్రాంతంలో ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయ ఆచరాలు కాపాడుకోవడంతోపాటు భవితరాలకు తెలిసే విధంగా మహిళల ఆర్థిక సాయంతో ఆలయ నిర్మాణం చేపట్టామని గ్రామ మహిళలు తెలిపారు



# చోడవరం నియోజకవర్గం బిఎల్ఏ-1 గా ఈర్లే



**బుచ్చియ్యపేట , ఏప్రిల్ 12 (మనసులో మాట)** : అనకాపల్లి జిల్లా, చోడవరం నియోజ కవర్గం బిఎల్ఏ -1 గా మండలంలోని పి భీమ వరం గ్రామానికి చెందిన ఈర్లే శ్రీరామ్ మూర్తి నియమితులయ్యారు. ఆదివారం విశాఖపట్నం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, అనకాపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు ద్వారాపురెడ్డి పరమేశ్వరరావు ఈ మేరకు నియామకపత్రాన్ని ఈర్లే శ్రీరామ్మూర్తి కి అందజేశారు. గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తూ, కార్యకర్త లను సమన్వయం చేస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లో ఈర్లే శ్రీరామ్ మూర్తి ఎల్ల ప్పుడూ ముందుం టారు. ఆయన కృషి, నిబద్ధత, క్రమ శిక్షణను గుర్తించి పార్టీ ఈ కీలకమైన చోడవరం నియోజకవర్గం బి ఎల్ ఏ -1 బాధ్యత ను అప్పగించడం ముదావహం. ఈ బాధ్యత ద్వారా చోడవరం నియోజకవర్గంలో బూత్ స్థాయి పార్టీ నిర్మాణం మరింత బలోపేతం అవుతూ, రాబోయే ఎన్నికల్లో విజయానికి బలమైన పునాది ఏర్పడుతుందని బిజెపి నాయకులు, కార్యకర్తలు ఆశిస్తున్నారు.

# భానుడు ఉగ్రరూపానికి బెంబేలెత్తిపోతున్న ప్రజలు

## - నిర్మానుస్యంగా ఉన్న అనకాపల్లి అచ్యుతాపురం మెయిన్ రోడ్డు

**మునగపాక , ఏప్రిల్ 12 (మనసులో మాట)** : ఒక్కసారిగా వాతావరణం లో మార్పులు సంభవించడంతో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 8 గంటలు నుండి విపరీతమైన ఎండలు కాయడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 11 గంటల ప్రాంతంలో ఎప్పుడు జనాలతో రద్దీగా ఉండే అనకాపల్లి అచ్యుతాపురం రోడ్డు జన సంచారం లేకపోవడంతో నిర్మాణస్యంగా తయారయింది. ఎప్పుడు లేని స్థాయిలో ఈ సంవత్సరం వాతావరణంలో పెను మార్పులు సంభవించి 40, 50 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటివరకు ఉపాధి కూలీలు ఎండ వేడిమి లేకపోవడంతో సక్రమంగా పనులు సాధించుకునేవారు. అయితే ఎండలు పూర్తి స్థాయిలో వేడి ఎక్కడంతో ఉపాధి కూలీలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. పని చేసే



చోట కనీసం టెంట్లు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఎండవేడిమికి పిల్లలు వృద్ధులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అప్పుడప్పుడు విద్యుత్తు సరఫరా నిలిపివేయడంతో ఇంటిలో ఉండలేక బయటకు రాలేక నానా అగసాట్లు పడుతున్నారు.

# బొబ్బిలి కోటను సందర్శించిన జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్, ఐపీస్

**విజేరం జిల్లా బొబ్బిలి , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12** : విజయనగరం జిల్లా లిఎస్పీ ఏ.ఆర్. దామోదర్, ఐపీస్ సాధారణ తనిఖీలలో భాగంగా ఈరోజు బొబ్బిలి పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది..అనంతరం, శాననభ్యులు ఆర్.వీ. ఎస్.కె.కె. రంగారావు (బేబీ



నాయన) ఆహ్వానం మేరకు బొబ్బిలి కోటకు వచ్చి దర్బార్ మహల్ ని సందర్శించారు.. ఎమ్మెల్యే బేబీనాయన దగ్గరుండి బొబ్బిలి యుద్ధంలో ఉపయోగించిన ఆయుధాలను, విదేశాలలో తమ పూర్వీకులు పాల్గొన్న సమావేశాల చిత్రపటాలను, పురాతన ఆయుధ సామగ్రిని చూపించి వాటిని గురించి వివరించారు.. ఎస్పీ కి బొబ్బిలి వీణను బహూకరించి, దుశ్శాలువాతో సత్కరించారు.

## నైట్ ఫుడ్ కోర్ట్ పోరాటంపై

# దక్షిణ ఎమ్మెల్యే తప్పుడు ప్రకటనలు చేయడం ఆపాలి

**కంచరపాలెం , ఏప్రిల్ 12 (మనసులో మాట)** : సెంట్రల్ పార్క్ నైట్ ఫుడ్ కోర్ట్ పోరాటంపై దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తప్పుడు ప్రకటనలు చేయడం ఆపాలని విశాఖ తోపుడుబండ్లు, చిల్లర వర్తకుల కార్మికుల సంగం (సీఐటీయూ) గౌరవ అధ్యక్షుడు పి.వెంకట్రావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఉదయం జగదాంబ జంక్షన్, సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 6 నెలల పాటు స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఇచ్చిన హామీపై నైట్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేస్తారని వ్యాపారులు ఆశించారన్నారు. అయితే ఎమ్మెల్యే సంక్రాంతికి, ఉగాదికి స్మార్ట్ ఫుడ్ కోర్ట్ ప్రారంభిస్తామని చెబుతూ కాలయాపన చేశారన్నారు. ఇప్పటికే ఫుడ్ కోర్ట్ కార్మికులు ఆందోళనలతో ముగ్గురు చనిపోయారన్నారు. ఇంటి అద్దెలు, పిల్లల చదువుకి ఫీజులు కట్టుకోలేక, మందులు కొనుక్కోలేక,




తినడానికి కూడా ఫుడ్ కోర్ట్ వ్యాపా రులు ఇబ్బందులు పడుతున్నా రని తెలిపారు. అందుకే మార్చి 25 నుండి జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరాహార దీక్ష చేస్తున్నారని, నేటికి రిలే నిరాహారదీక్షలు ప్రారంభించి 19రోజులు అయిందన్నారు. మరో ప్రక్క నైట్ ఫుడ్ కోర్ట్ లో షాపులు అమ్ముకుని, అద్దెలకు ఇచ్చుకుని, డబ్బులు వసూలు చేసుకునే వారితోనే ఎమ్మెల్యే స్మార్ట్ ఫుడ్ కోర్ట్ కు శంకుస్థాపన చేశారని ఆయన ఆరోపించారు. జీవీఎంసీ జోన్-4 కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో వెండింగ్ కమిటీ ఆధ్వర్యంలో జనరల్ బాడీ జరిపి 97 మంది అర్హులుగా ప్రకటించారన్నారు. ఇంకా 31 మంది అర్హులు ఉన్నారని వారిని కూడా సర్వే చేసి ఈ లిస్టులో చేర్చాలని అనేకసార్లు విన్నవించకోవడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాల నుండి అక్కడ ఉండి వ్యాపారం చేసుకునే వీధి విక్రయదారులను జీవీఎంసీ అధికారులు నిబంధన మేరకు ఎంక్వైరీ చేసి ఎంపిక చేశారని తెలిపారు. దీక్ష శిబిరంలో వైసీపీ, సిపిఎం, సిపిఐ పార్టీ వారితో కలిసి పోరాటం చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శ చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే విమర్శలు సరికాదని, నైట్ ఫుడ్ కోర్ట్ కార్మికులందరూ టీడీపీ, జనసేన, బిజెపి సభ్యత్వాలు తీసుకొని వారి దగ్గర కార్డులు కూడా ఉన్నాయన్నారు. సార్వత్రికి ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం గెలవాలని వారంతా ఓట్లు వేసి గెలిపించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే వైసీపీలో ఉండగానే ఫుడ్ కోర్ట్ ను ఏర్పాటు చేశారని తెలిపారు. కాబట్టి తక్షణం సెంట్రల్ పార్క్ వద్ద నైట్ ఫుడ్ కోర్ట్ యధావిధిగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ ప్రధానకార్యదర్శి ఏ.సింహాచలం, జగదాంబ జోన్ కార్యదర్శి ఎం.సుబ్బారావు, ఫుడ్ కోర్ట్ నాయకులు కె.శ్రీకాంత్, బొగ్గ శ్యామ్, దుంగ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్ డేటా సెంటర్ భూ బాధితుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం : శ్రీనివాసరావు

**కంచరపాలెం , ఏప్రిల్ 12 (మనసులో మాట)** : గూగుల్ డేటా సెంటర్లో భూములు కోల్పోయిన దళితుల, రైతుల సమస్యలు ఈ నెల 25 లోగా పరిష్కరించకపోతే చలో తర్లువాడ కార్యక్రమం చేపడతామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస రావు తెలిపారు. అలాగే ఏప్రిల్ 28న చేపట్టే గూగుల్ డేటా సెంటర్ శంకుస్థాపనను ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. స్థానిక పిఠాపురం కాలనీలోని ఏచూరి భవన్ (సిపిఎం జిల్లా కార్యాలయం)లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 520 మంది రైతులకు పరిహారం చెల్లించకుండా, తర్లువాడ, అడవివరం, రాంబిల్లి మండలంలో బలవంతంగా 601 ఎకరాల భూములు తీసుకొని గూగుల్కు కేటాయించడం అన్యాయమన్నారు. గూగుల్ బ్రాండ్ పేరుతో 601 ఎకరాలను అదానీ కంపెనీకి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేయనుందని తెలిపారు. పర్యావరణ ప్రభావ అంచనా




నివేదిక తయారు చేయకుండా, సామాజిక అధ్యయనం నిర్వహించకుండా, విశాఖ ప్రజలకు తాగునీటి సరఫరాపై స్పష్టత ఇవ్వకుండా గూగుల్ డేటా సెంటరు శంకుస్థాపన ఎలా చేస్తారని ప్రశ్నించారు. డేటా సెంటర్ లో ఐదారువేల కంటే ఎక్కువ ఉద్యోగాలు రావని కేంద్రమంత్రులు చెబుతుంటే, లక్ష 50వేల ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం చెప్పడం మోసం కాదా అని శ్రీనివాసరావు ప్రశ్నించారు. దీనివలన ఉత్తరాంధ్ర ప్రజలకు వచ్చిన ప్రయోజనమేమిటో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గూగుల్కు కేటాయించిన భూమిపై సేల్ డీడ్ ద్వారా అదానికి పూర్తి యాజమాన్య హక్కు కల్పించడానికి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రూ.1.2 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టగలిగిన అతి పెద్ద గూగుల్ సంస్థకు కరెంట్, రోడ్లు, నీరు, ట్యాక్స్ ఫ్రీ వంటి సదుపాయాలు, 22 వేల కోట్లు రాయితీ ఇవ్వాల్సిన అవసరం ఎందుకని అడిగారు. తర్లువాడలో ఎవరూ ప్రవేశించకుండా పోలీసులు అడ్డుకోవడంతో, గూగుల్ రావడం ఇష్టంలేక పబ్బం గడుపుకోవడానికి ప్రభుత్వం ఇటువంటి ప్రయత్నాలు చేస్తుందని భావించాల్సివస్తోందన్నారు. తన సొంత నియోజకవర్గంలో భూములు కోల్పోయిన రైతులు, దళితులకు పరిహారం ఇప్పించకుండా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కార్పొరేట్ సేవలో తరిస్తున్నట్లుందని వ్యాఖ్యానించారు. డేటా సెంటర్ వలన ఉష్ణోగ్రత వేడి పెరుగుతుందని, ఢిల్లీ కంటే వేడి ఎక్కువగా వుంటుందని పర్యావరణ నిపుణులు చెబుతున్న విషయం గుర్తు చేశారు. కార్పొరేట్ల కోసం విశాఖ ప్రజల ప్రాణాలు ఫణంగా పెట్టడం అన్యాయమన్నారు. సింహాచలం దేవస్థానం భూమి 160 ఎకరాలు గూగుల్ డేటా సెంటర్కు కేటాయించినప్పుడు అడ్డురాని దేవాదాయ చట్టం, పంచగ్రామాల ప్రజల ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణకు ఎందుకు అడ్డిస్తుందని ప్రశ్నించారు. ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే పంచగ్రామాల ప్రజల ఇళ్ల స్థలాలను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ కెఎస్వి కుమార్, జిల్లా కమిటీ సభ్యులు ఆర్ఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధి బాధితుడుకి ఆర్థిక సహాయం

- అమ్మ సేవా సొసైటీ వారి ఆర్థిక సహాయం



**నెల్లిమర్ల , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** కిడ్నీ వ్యాధి బాధితుడు కుటుంబానికి అమ్మ సేవా సోసైటీ ఆర్థిక ఆర్థిక సహాయం అందజేసింది. ఆదివారం జరజాపు పేట గ్రామానికి చెందిన సుంకర శ్రీను రెండు కిడ్నీలుపూర్తిగా చెడిపోయి ప్రస్తుతం విశాఖపట్నం కేజీహెచ్ లో డయాలసిస్ చేసుకుంటున్నాడు. శ్రీను ది చాలా పేద కుటుంబం ఇతనికి ఒక భార్య,వృద్ధులైన తల్లిదండ్రులు,ముగ్గురు పిల్లలు ఖాళీగా ఉన్న కుటుంబం. ఈ కుటుంబ పోషణ భారాన్నంత శ్రీను ఒక్కడే మోసేవాడు. అలాంటి పరిస్థితుల్లో తానే కిడ్నీ వ్యాధితో బాధపడుతూ హాస్పటల్లో ఉండటంతో కుటుంబ పోషణకు చాలా ఇబ్బంది పడుతున్నారని విషయం తెలుసుకున్న విజయనగరంకి చెందిన అమ్మ సేవా సొసైటీ వారు బాధితుడు శ్రీనుకి 10, 000రూ. లు ఆర్థిక సహాయం అందించింది ఆ కుటుంబానికి కొంతమేరకు ఆసరాన్ని కలిగించారు. దీనికిగాను కుటుంబ సభ్యులు అమ్మ సేవా సొసైటీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో

# అంబేద్కర్ జయంతోత్సవాన్ని జయప్రదం చేయండి

## అతిథులుగా జిల్లా కలెక్టర్ ఎం. అభిశక్త్ కిషోర్, సీపీ శంఖబ్రత బాగ్చి



**కంచరపాలెం , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** ఈ నెల 14న అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షుడు బొడ్డు కళ్యాణ రావు తెలిపారు. స్థానిక రామా టాకీస్ రోడ్డులోని అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 14న సాయంత్రం 5 గంటలకు డాబా గార్డెన్స్ ఎల్ఐసి అంబేద్కర్ విగ్రహం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్, రామా టాకీస్ మీదుగా అంబేద్కర్ భవన్ వరకు ఊరేగింపు, అనంతరం సభ ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ ఎం. అభిశక్త్ కిషోర్, విశిష్ట అతిథిగా నగర పోలీస్ కమిషనర్ డా. శంఖ బ్రత బాగ్చి, గౌరవ అతిథిగా హెచ్ పిసిఎల్ సిజిఎం జి. కిరణ్ కుమార్ హాజరవుతారని చెప్పారు. అంబేద్కర్ అందరివారని అన్ని వర్గాల ప్రజలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సొసైటీ ప్రధాన కార్యదర్శి జె వి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రపంచం యుద్ధ వాతావరణంలో ఉందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యుద్ధాలు , పేదరికం లేని సమాజాన్ని కాంక్షించారన్నారు. మతం పేరుతో మనుషుల మధ్య విభజన, రాజ్యాంగం మార్చే కుట్ర సాగుతుందన్నారు. సెంటు భూమి కూడా ప్రజలకు ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి లేనప్పటికీ రూ. 15 లక్షల అప్పులు ఎగవేసిన వారిపై మాత్రం ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని దుయ్యబట్టారు. కార్పొరేట్ సంస్థలకు 99 పైసలకే ఎకరా భూమి అప్పగించడం ఏమిటని ప్రశ్నించారు. దేశ సంపద కొందరి చేతుల్లోకి పోగొట్టకూడదని రాజ్యాంగం చెబుతుంటే దానికి విరుద్ధంగా జరుగుతుందన్నారు. సొసైటీ కోశాధికారి డా.గార సత్యనారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ గ్రామీణ ప్రాంత ప్రజలకు ,విద్యార్థులకు అండగా ఉంటుందని తెలిపారు. అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో 100 మందికి లైబ్రరీ సదుపాయం కల్పించామని వారిలో 25 మంది ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగాలు పొందారన్నారు. ప్రత్యేకంగా స్టాఫ్ సెలక్షన్ కమిషన్ పరీక్షల కోసం 50మందిమహిళల శిక్షణ ఇచ్చే నిమిత్తం జే వై అకాడమీతో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కోసం రూ.34 లక్షల హెచ్ పీసీఎల్ సిఎస్ఆర్ నిధుల కేటాయించిందన్నారు. గతంలో జిల్లా కలెక్టర్ రూ.10 లక్షలు, మాజీ ఎంపీ ఎం. వి .వి.సత్యనారాయణ ఎంపీ లాడ్స్ నుండి రూ 24 లక్షలు అంబేద్కర్ భవన్ అభివృద్ధికి నిధులు విడుదల చేసి సహకరించారన్నారు. సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షుడు అలమండ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు రాజాన సరస్వతి , తాడి కాంతారావు, బోని అప్పారావు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# అబ్కారీ శాఖ దాడుల్లో ఒక వ్యక్తి అరెస్ట్ మద్యం స్వాధీనం

- భోగాపురం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ సీఐ బి.రవికుమార్ వెల్లడి



**నెల్లిమర్ల , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** భోగాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వి. రవికుమార్ ఒక ప్రకటన ద్వారా తెలియజేసిన వివరాలు ప్రకారం,ఆదివారం అనధికార మద్యం దుకాణాలపై (బెల్ట్ షాపులపై) దాడుల్లో భాగంగా ముంజేరు గ్రామం పరిది భోగాపురం మండలం లో ఒక వ్యక్తి వద్ద 06 మద్యం 180 ఎమ్మెల్ పరిమాణం గల బాటిల్స్ తో అరెస్ట్ చేసి కేసు నమోదు చేయబడినదని రవికుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ అనధికారి మద్య దుకాణాలు (బెల్ట్ షాపులు) నిర్వహించరాదని మరియు ప్రోత్సహించరాదని, అనధికారి మద్యం దుకాణాలు (బెల్ట్ షాపులు) యొక్క సమాచారాన్ని భోగాపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ వారికి తెలియజేయవలెనని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడునని సూచించారు. ఈ దాడుల్లో ఎస్ఐ చంద్రమోహన్, ట్రైనీ ఎస్ ఐ రమణమ్మ,హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ ,కానిస్టేబుల్ మహేష్, శిరీష లు పాల్గొన్నారు.

# చిట్ఫండ్ మరియు ఫైనాన్స్ వ్యాపారస్తులపై పోలీసులు ఉక్కు పాదం మోపాలి

**పరవాడ , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లంకెలపాలెం సెంటర్లో మితిమీరిన ఫైనాన్సర్ల ఆగడాలు లంకెలపాలెం సెంటర్లో ప్రతిరోజు సుమారుగా 100 నుండి 150 మంది ఫైనాన్స్డ చిట్ఫండ్ కంపెనీ ఓనర్స్ విచ్చలవిడిగా వ్యాపారం చేస్తూ గవర్నమెంట్ కి టాక్స్ లు కట్టకుండా కష్టాల్లో ఉన్నవాళ్లకి ఆసరా చేసుకుని అధిక వడ్డీకి ?3 నుండి తొమ్మిది రూపాయల వరకు వసూలు చేసి వ్యాపారస్తుల నుండి జలగల్లా అధిక వడ్డీ వసూలు చేస్తున్నారు. తీసుకున్న తర్వాత చేసేది లేక వాళ్ళ చేత మాటలు పడుతూ ఇవేకాక ఒక రోజు లేట్ అయితే దుర్భాషలతో గొడవలు చేసేవారు కూడా ఉన్నారు. కన్నూరు, పెదమసిడివాడ, మంత్రి పాలెం, గాజు వాక, సాలాపు వానిపాలెం, తాడి, గాజువాక, ఈ పరిసర ప్రాంతంలో నుండి ప్రతిరోజు చిన్న పెద్ద వ్యాపారస్తులతోఫైనాన్స్ వ్యాపారం సాగిస్తున్నారు, మంత్లీ చిట్స్ కూడా రన్ చేస్తున్నారు గత కొన్ని సంవత్సరాలుగా లక్షల్లో విచ్చలవిడిగా వ్యాపారం చేస్తున్నారు. ఫైనాన్స్ వ్యాపారస్తులు టాక్సు ఎగ్గొట్టి, గవర్నమెంట్ కి వచ్చే ఆదాయానికి గండి కొడుతున్నారు రెండు రూపాయలు పైబడి వడ్డీ తీసుకున్న యెడల గతసారి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నటైంలో అధిక వడ్డీ తీసుకున్న వారిపై కాల్ మనీ కేసులు పెట్టేవారు వారిపై నిగా పెట్టి ప్రతి షాపులో ఉండే బుక్కులు చెక్ చేయవలసిందిగా ఫైనాన్సర్ల వివరాలు తెలుస్తాయని వ్యాపారస్తులు కోరుకుంటున్నారు . ఇన్కమ్ టాక్స్ అధికారులు ఫైనాన్సర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుకుంటున్నారు ఉదయం నుండి కష్టపడింది వారి వడ్డీకే చాలటం లేదని ఒక రోజు డబ్బులు కట్టకపోతే షాపులు వద్ద నానా హంగామా చేసి వ్యాపా రస్తుల పరువు తీస్తున్నారు ప్రజలకు రక్షణ కల్పించవలసిన పోలీస్ అధికారులు కనీసం ఫైనాన్సర్లపై కన్నెత్తి కూడా చూడకపోవడం శోచనీయం సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోకపోయిన యెడల చాలా అనర్ధాలు జరుగుతాయని ప్రజలు విన్నవించుకుంటున్నారు దయచేసి ఫైనాన్స్ ఆగడాలకు చెక్ పెట్టండి పోలీసులు నిఘాఉంచాలని కోరుకుంటున్నారు స్థానిక వ్యాపారస్తులు

# పెదబయలు లో విషాదం..

# ఈతకు వెళ్లిన చిన్నారుల మృతి



**పెదబయలు , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పెదబయలు మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. మండలంలోని పన్నెడా గ్రామానికి చెందిన ఐదుగురు చిన్నారులు ఈత కొట్టడానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు. సీతగుంట పంచాయతీ పరిధిలోని లకే పుట్టు గ్రామ సమీపంలోని మత్యాగడ్డలో ఈ ఘటన జరిగింది. చిన్నారులు సరదాగా ఈత కొట్టడానికి నీటిలో దిగగా, కొద్దిసేపటికే ప్రమాదంలో చిక్కుకున్నారు. ఒక చిన్నారి బయటకు వచ్చి సహాయం కోసం అరవడంతో, సమీపంలో చేపల వేటకు వెళ్లిన వారు వెంటనే స్పందించారు. వారు సంఘటనా స్థలానికి చేరుకుని ఒక చిన్నారిని ప్రాణాలతో కాపాడగలిగారు. అయితే మిగిలిన ముగ్గురు చిన్నారులు దురదృష్టవశాత్తు మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతులను గొల్లూరి హర్షిత్ (12), ప్రదీప్ (11), పాంగి బబులు (10)గా గుర్తించారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. సమాచారం అందుకున్న ఎస్ ఐ.టి. వెంకటేష్,పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సానికలవ నుండి మడుతురు రాజుల చెరువు కు గ్రావెల్ రోడ్ శంకుస్థాపన

### చేసిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మరియు ప్రగడ నాగేశ్వరరావు



**అచ్యుతాపురం , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** యలమంచిలి నియోజకవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ , తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మరియు రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు సహకారం తో ఆవ సోమవరం గ్రామ శివారు సానికాలువ నుండి మడుతూరు రాజుచెరువు వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసి రోడ్డు పని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు గ్రామశాఖ అధ్యక్షులు కోలా మహేష్,మాజీ ఎంపీటీసీ శిరసపల్లి రమణ, మాజీ ఎంపీటీసీ కోలా నాగేశ్వరరావు, కొల్లి దుర్గా ప్రసాద్, కొలంకి రమణ, వార్డ్ మెంబర్ నందవరపు ఈశ్వర రావు, బలిరెడ్డి నాగేశ్వరరావు, వెుటూరు నూకరాజు పాల్గొన్నారు

# సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం




**అచ్యుతాపురం , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** ఓం శ్రీ సాయిరాం, భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య ఆశీస్సులు తో శ్రీ సత్య సాయి సేవా సంస్థలు అనకాపల్లి జిల్లా జోన్ 1 వారి ఆధ్వర్యంలో చలివేంద్రం, (ఐ,ఓ,బి బ్యాంక్ అచ్యుతాపురం ఎదురుగా) మజ్జిగ మంచినీరు సేవా కార్యక్రమం కే.ఎస్.ఎన్ రాజు , మండల వికలాంగుల పాఠశాల అధినేత పట్నాయక్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన తో శిబిరం ప్రారంభించబడినది. ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ ఇంచార్జ్ కె. ఆది నాగేశ్వరావు, పాండురంగారావు ఎస్ .చంద్రశేఖర్ కన్వీనర్ ఎం గణేష్, బి శ్రీను, ఎం.అప్పలనాయుడు , బి సత్య రామ్, కె అరుణ్ కుమారి, కొలగాని నూక రత్నం, సత్యవతి లక్ష్మి , పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులు ,ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లు ఆమోద ప్రయత్నం చరిత్రాత్మకం : మంత్రి సత్య కుమార్ యాదవ్



**కంచరపాలెం , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లు ఆమోదం తెలిపే ప్రయత్నం చరిత్రాత్మకం అని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఉదయం బీచ్ రోడ్డులోని లాసెన్స్ బి కాలనీలో బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యతని ఇస్తుందన్నారు. అందులో భాగంగానే పార్లమెంట్ సమావేశాల్లో మహిళా బిల్లు ఆమోదం తెలిపే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేసిందని తెలిపారు. నారీ శక్తి వందనీయం బిల్లు ఓ కొత్త అధ్యాయానికి తెరతీస్తోందని అభిప్రాయపడ్డారు. 370 ఆర్టికల్ రద్దు, త్రిబుల్ తలాక్ రెడ్డి లాంటి నిర్ణయాలు కేవలం మోదీ ప్రభుత్వం మాత్రమే చేయగలిగిందన్నారు. మహిళా సాధికారికత ఈ బిల్లు ఆమోదం ద్వారా కలుగుతుందని వివరించారు. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ ద్వారా మహిళలు సమర్థవంతంగా ప్రజా సేవ అందించారని కొనియాడారు. వచ్చే సాధారణ ఎన్నికలలో 33 శాతం సీట్లు మహిళలకు రిజర్వేషన్ కింద లభిస్తాయని హాయ్ ఆయన జోష్యం చెప్పారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకు చట్ట సభల్లో అవకాశం కలుగుతుందని వెల్లడించారు. సమావేశంలో నార్త్ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, బిజెపి జిల్లా అధ్యక్షులు పరశు రామరాజు, బిజెపి నేతలు పాల్గొన్నారు.

# ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థి ఎప్పుడూ ఆగిపోకూడదు”

### ఐపీఎస్ అధికారి కిల్లాడ సత్యనారాయణ



**రోలుగుంట , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం రోలుగుంట గ్రామంలో ఆదివారం ఐఐటీ, నీట్ కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన ఐపీఎస్ అధికారి కిల్లాడ సత్యనారాయణ చేతుల మీదుగా ఈ కోచింగ్ సెంటర్ను ప్రారంభించారు. పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని, ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థి ఏ కారణం వల్ల కూడా స్టాప్ అవ్వకూడదని ఆయన స్పష్టంగా చెప్పారు. పేద, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల చదువు, ఎదుగుదల ఎప్పటికీ ఆగరాదని వారి భవిష్యత్తు కోసం తాను ఏ సహకారం అయినా అందివ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లల భవిష్యత్తు కోసం మంచి ఆలోచన చేసి ముందుకు రావాలని ఆయన కోరారు. ఐఐటీ, నీట్, ఎన్ఐటీ వంటి పోటీ పరీక్షల కోచింగ్ సాధారణంగా ఎక్కువ ఖర్చు కలిగి ఉంటుందని గుర్తు చేసిన ఆయన, పల్లె పిల్లలకు ఉచితంగా ఇటువంటి శిక్షణ అందించాలనేదే లక్ష్యమని చెప్పారు. ఈ కేంద్రం ద్వారా ప్రతి యోగ్య విద్యార్థికి ఫిజిక్స్ వాలా సౌజన్యంతో, “వేదా విద్యా” డైరెక్టర్ పోతల ప్రసాద్ నాయుడు సహకారంతో కలిసి ఐఐటీ, నీట్ కోచింగ్ ఉచితంగా అందించే ప్రయత్నం చేస్తున్నట్లు ప్రకటించారు. జాతీయ ఓబీసీ అధ్యక్షుడు పోతల ప్రసాద్ నాయుడు మాకవరపాలెం మండలాన్ని “దత్తత” తీసుకుని, ఇంకా ఎన్నో ప్రత్యేక విద్యా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఢిల్లీలో ఉన్న వేద విద్యాసంస్థ ద్వారా ఎంతోమంది అత్యున్నత విద్యావంతులను తయారు చేశామని, వారి ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. స్థానిక ఎస్ఐ జి. రామకృష్ణ చెడు మార్గాల్లో తప్పిపోతున్న విద్యార్థులకు ఈ పల్లె ప్రతిభా కేంద్రం వెలుగు, దిక్సూచీగా పని చేస్తుందని పేర్కొన్నారు. కిల్లాడ సత్యనారాయణ వంటి నిరాడంబర వ్యక్తి గ్రామీణ విద్యార్థుల అభ్యున్నత కోసం ఎంతో కృషి చేస్తున్నారని విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకుని బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

# ట్రాఫిక్ నిబంధనలు వారిపై ఒక్కరోజు 2,745 కేసులు నమోదు

**విశాఖపట్నం , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** ట్రాఫిక్ నిబంధన పాటించని వారిపై టాపిక్ పోలీసులు కొరడా జులిపించారు. ఒక్కరోజే 2,745. కేసులు నమోదు చేశారు. విశాఖపట్నం సిటీలో రోజురోజుకు వాహనాల సంఖ్య పెరగడం కారణంగా వాహనదారులు వివిధ రకాల ట్రాఫిక్ ఉల్లంఘనలకు తరచుగా పాల్పడుతున్నారు. దీనివలన రోడ్డు ప్రమాదాలు సంభవించడం, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లడం జరుగుతోంది. నగరంలో ట్రాఫిక్ వ్యవస్థను మెరుగుపరచాలనే సంకల్పంతో, ట్రాఫిక్ పోలీసు వారు వివిధ కూడళ్లలో ట్రాఫిక్ ను నియంత్రించడం, క్రమ బద్ధీకరించడం జరుగుతోంది. ఇందులో భాగంగా తే 11-04-2026 న విశాఖపట్నం సిటీ ట్రాఫిక్ విభాగం మోటరు వాహనాల చట్టం ప్రకారం చలానాలు విధించారు. హెల్మెట్ ధరించని వారిపై పెట్టిన కేసులు- 1286,పిలియన్ రైడర్ హెల్మెట్ ధరించని వారిపై పెట్టిన కేసులు-250,త్రిబుల్ రైడింగ్ చేసిన వారిపై పెట్టిన కేసులు-92,ఓవర్ స్పీడ్ పై పెట్టిన ( వెహికల్ ద్వారా) కేసులు-373,సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసిన వారిపై పెట్టిన కేసులు-31,డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై పెట్టిన కేసులు-07,రాంగ్ పార్కింగ్ లో పెట్టిన వాహనాలు టోయింగ్ చేసిన వాహనాలపై పెట్టిన కేసులు-84,రాంగ్ పార్కింగ్ చేసిన వారిపై పెట్టిన కేసులు-156,మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై పెట్టిన కేసులు-42,70 వాహనాలను సీజ్ చేశారు.

# మౌనిక హత్యపై జ్యుడీషియల్ విచారణ జరపాలి

### మహిళా, దళిత సంఘాల నేతలు మంత్రులకు వినతి



**కంచరపాలెం , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** గత నెల 30న గాజువాకలో జరిగిన పోలిపల్లి మౌనిక దారుణ హత్యపై జ్యుడీషియల్ విచారణ జరపాలని మహిళ, దళిత సంఘాల నేతలు హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇన్చార్జి మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామిలకు వినతి పత్రాలను అందజేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం వారిని కలిసి ఘటనకు సంబంధించిన పలు అంశాలను నేతలు వారి దృష్టికి తెచ్చారు. నేవీ ఉద్యోగి సి.హెచ్.రవీంద్ర అత్యంత క్రూరంగా మౌనికను హత్య చేసినట్లు నిర్ధారణ అయినప్పటికీ పలు అనుమానాలు ఈ కేసులో ఉన్నాయని నేతలు వ్యక్తం చేశారు. మౌనిక డబ్బుల కోసం రవీంద్రను వేధించడం వల్లే అతను హతమార్చాడని, అతనికి నేర చరిత్ర లేదని పోలీసులే నిందితులు చెప్పిన విషయాలను నమ్మి ప్రచారం చేయడం తగదని చెప్పారు. ఘటన ఒక చోట జరిగితే మరొకచోట జరిగినట్టు పోలీసులు చెప్పడం, తర్వాత నిజాలు బయటికి రావటం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. పోలీసులు మృతురాలు తల్లిదండ్రుల నుండి ఖాళీ కాగితాలపై సంతకాలు ఎందుకు తీసుకున్నారని, శవ పంచనామా బాధితుల సమక్షంలో ఎందుకు జరగలేదని ప్రశ్నించారు. హత్యకు ముందు లైంగిక అత్యాచారం జరిగిందనే కోణం నుండి కూడా దర్యాప్తు సాగాలన్నారు. హంతకుడు రవీంద్రతో పాటు పలువురు ఈ కేసులో ఉన్నారని వారిని అరెస్టు చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. దీనిపై మంత్రులు స్పందిస్తూ ఈ కేసులో పూర్తి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రులను కలిసిన వారిలో హతురాలు తండ్రి వేణుగోపాల్, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఎం లక్ష్మి, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు, ఎ .విమల, నవయాన బహుజన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకటరమణ, న్యాయవాది మహేష్, ఎంఎన్ఎస్ ఎస్ పూర్వ అధ్యక్షుడు కె.రవి, సంజీవయ్య కాలనీ యూత్ ప్రతినిధులు కుమార్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



## బావికొండపై ప్రైవేటు సంస్థకు కేటాయించిన భూములను వెనక్కి తీసుకోవాలి

- ఇన్చార్జి మంత్రి డోలాకు బుద్ధిష్ట మాన్యుమెంట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి



**కంచరపాలెం , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** ఋషికొండ ప్రాంతంలో గల బావికొండ బౌద్ధ క్షేత్రంపై ఇమేజినొవేట్ సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా కేటాయించిన భూములను వెనక్కి తీసుకోవాలని ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి వినతి పత్రాన్ని అందజేశారు. నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుద్ధిష్ట మాన్యుమెంట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆయనను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆదివారం అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకటరమణ మాట్లాడుతూ క్రీస్తు పూర్వం మూడవ శతాబ్దానికి చెందిన బౌద్ధ క్షేత్రంపై ఇంకా పరిశోధనలు జరగాల్సి ఉందని అక్కడి భూములు ఇతర సంస్థలకు కేటాయిస్తే చారిత్రక ఆధారాలు కోల్పోతామని జిల్లా కలెక్టర్కు చెప్పామన్నారు. పురావస్తు శాఖ నిబంధనలకు ఇది వ్యతిరేకమని, తక్షణమే అక్కడ జరుగుతున్న నిర్మాణాలను నిలిపివేయాలని కోరినట్టు తెలిపారు. బౌద్ధ క్షేత్రాలను టూరిజం శాఖ నుండి తప్పించి పురావస్తు శాఖకు అప్పగించాలని, పూర్తిస్థాయి పరిశోధనలు చేపట్టాలని విజ్ఞప్తి చేసామన్నారు. దీనిపై మంత్రి స్పందిస్తూ పరిశీలిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో దళిత, బౌద్ధ సంఘాల నేతలు వి.వి. దుర్గారావు, ఎస్సార్ వేమన, ఎస్. సింహాద్రి, కె.మోహన రాజు, ఎన్ .ధర్మారావు, బి. ఉమామహేశ్వరి, జి. భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## దివిస్ ఆధ్వర్యంలో ఆటిజం అవగాహన ర్యాలీ

**భీమునిపట్నం , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** మండలంలోని చిప్పాడ దివిస్ లాబొరేటరీస్ లిమిటెడ్, కంపెనీ డైరెక్టర్ దేవేందర్, వైస్ ప్రెసిడెంట్ ఎల్.వి. రమణ మరియు 600 మంది ఉద్యోగులతో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత భాగ్చీ ఆటిజం అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న దివిస్ ఫౌండేషన్ ఫర్ గిఫ్టెడ్ చిల్డ్రన్ ప్రెసిడెంట్ డా. ప్రమోద్ మాట్లాడుతూ ఆటిజం అనేది ఒక సంక్లిష్టమైన నాడీ సంబంధిత అభివృద్ధి లోపమని, ఇది ప్రధానంగా జన్యుపరమైన కారకాలు, మెదడు అభివృద్ధిలో తేడాలు మరియు పర్యావరణ ప్రభావాల కలయిక వల్ల సంభవిస్తుందని చెప్పారు. 60-90 శాతం కేసులలో జన్యువులు పాత్ర పోషిస్తుండగా, గర్భధారణ సమయంలో ఎదురయ్యే సమస్యలు కూడా ఒక కారణంగా ఉండవచ్చని తెలిపారు. ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ అనేది బాల్యంలోనే ప్రారంభమయ్యే ఒక మానసిక రుగ్మత. దీనికి రోగ నిర్ధారణ అవసరమని, ఇలాంటి పిల్లలతో పనిచేసే శ్రేయ ఫౌండేషన్ కార్యదర్శులు ఉషా దేవి మరియు సుదీష తెలిపారు. ఆటిజం లక్షణాలను సులభంగా గుర్తించడం ద్వారా, తల్లిదండ్రులు బాధితులకు చిన్నతనం నుంచే అవసరమైన మద్దతును అందించగలరని, అలాగే సంభాషణ, సామాజిక సంబంధాలలో ఇబ్బందులు, దేనిపైనా ఆసక్తి లేకపోవడం మరియు పునరావృత ప్రవర్తనలతో కూడిన ఆటిజం లేదా ఆస్పెర్గర్ సిండ్రోమ్‌ను ఎదుర్కోవడంలో వారికి అండగా నిలబడగలరని వారు తెలిపారు. అంతర్జాతీయంగా ఆటిజం మాసంగా గుర్తించబడిన ఏప్రిల్ నెలలో, సమాజంలో ఆటిజంపై అవగాహన కల్పించడం, ఈ సమస్యతో బాధపడుతున్న వారిని సమాజంలో భాగం చేయడం మరియు సానుకూల ఆలోచనలతో ఆమోద భావాలను పెంపొందించడం వంటి లక్ష్యాలతో, ప్రతి సంవత్సరం దివ్యాంగులు మరియు వృద్ధుల సంక్షేమ శాఖ సహకారంతో తాము ఒక అవగాహన ర్యాలీని నిర్వహిస్తున్నట్లు దివిస్ ల్యాబ్స్ జనరల్ మేనేజర్లు వై.ఎస్.కోటేశ్వర రావు మరియు ప్రద్యుమ్న తెలియజేశారు.

# చర్చనీయాంశంగా హోంమంత్రి వంగలపూడి అనిత దూకుడు



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 :** విజయనగరం జిల్లాలో హోంమంత్రి వంగలపూడి అనిత దూకుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారుతోంది. జిల్లా ఇంచార్జి మంత్రిగా వచ్చిన తొలిదినాల్లో ఆమె పరిధిని, పరిమితిని దృష్టిలో ఉంచుకుని వ్యవహరించేవారు. ఐతే, ఆమధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమధ్య ఇంచార్జ్ మంత్రుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఇకపై మరింత క్రియాశీలంగా మారాలని కర్తవ్యబోధ చేశాక అనిత స్పీడు పెంచారు. వాస్తవానికి హోంమంత్రి అనిత సహజంగానే దూకుడు మనిషి. అదే ఆమెను పార్టీలో ఉన్నతస్థానంలో కూర్చోబెట్టింది. కీలకమైన హోంమంత్రి పదవినీ కట్టబెట్టింది. విజయనగరం జిల్లా ఇంచార్జి మంత్రిగా నియమితులయ్యాక జిల్లామంత్రి, స్థానిక ఎమ్మెల్యేల మనోభావాలు దెబ్బతినకుండా ఉండేలా కాస్త సాఫ్ట్ కార్నర్ కనబరిచేవారు. అధినేత దిశానిర్దేశం తర్వాత తన సహజ స్వభావాన్ని ప్రదర్శిస్తున్నారు. తరచూ జిల్లాలో పర్యటించడమే కాకుండా ఎమ్మెల్యేలు, నాయకులతో మమేకమవుతున్నారు. శ్రేణుల సమస్యలపై స్పందిస్తున్నారు. ఇక, ఇంచార్జి మంత్రిగా అధికారుల పనితీరులో వేగం పెంచే ప్రయత్నం చేస్తున్నారు. అధికారిక సమీక్షల్లో తాను చెప్పాల్సింది సూటిగా చెబుతున్నారు. ప్రజా సమస్యలపైనా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఆమె జోరును దగ్గరగా గమనిస్తున్నవారు ఆమెను ఫైర్ బ్రాండ్ గా మరోసారి గుర్తుచేసుకుంటున్నారు. ఇక, విపక్ష వైసీపీ విమర్శలను ఆమె ధీటుగా తిప్పికొడుతుండడం క్యాడర్లో ఉత్సాహం నింపుతోంది. తెలుగుదేశం అధికారంలోలేని జిల్లా పరిషత్ సమావేశాల్లో సైతం తమ ఆధిపత్యం చెల్లుబాటయ్యేలా ఆమె చొరవ చూపించారు. అనిత దూకుడుపై లోతైన ఊహాగానాలు సైతం లేకపోలేదు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి నియోజకవర్గాల పునర్విభజన జరిగి, జిల్లాలో ఏదేని అసెంబ్లీ సెగ్మెంట్ ఎస్సీలకు రిజర్వ్ అయితే, ఆమె ఇక్కడినుంచే బరిలో దిగే సంకేతాలను కొందరు ఉటంకిస్తుండగా, అటువంటిదేమీ లేదని ఆమె సన్నిహిత వర్గాలు కొట్టిపారేస్తున్నాయి. ఇక, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పనితీరుపై జిల్లావాసుల్లో క్రమంగా అసంతృప్తి పెరుగుతోంది. కీలకమైన శాఖకు మంత్రి అయిఉండి జిల్లాకు ఎటువంటి ప్రయోజనం చేకూరకపోవడంతో పెదవివిరుపులు కనిపిస్తున్నాయి. ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఆశించిన యువత నిరుత్సాహానికి లోనవుతోంది. పార్టీ శ్రేణులు కూడా మంత్రి శ్రీనివాస్ తీరుపై కినుకగా ఉన్నారు. పార్టీ గురించి పట్టించుకోవడంలేదని బాహాటంగానే విమర్శిస్తున్నారు. అటు జిల్లాకు ఇటుపార్టీకి కూడా ఉపయోగపడని ధోరణిపై మండిపడుతున్నారు. మరోవైపు, శ్రీకాకుళం ఇంచార్జి మంత్రిగా కూడా ఉన్న శ్రీనివాస్. .అక్కడకూడా ప్రభావం చూపలేకపోతున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇక్కడి ఇంచార్జి మంత్రి అనితను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగకపోవడం ఆయన మెతకవైఖరికి అద్దం పడుతోందన్న భావన ఏర్పడేందుకు ఆస్కారం ఇస్తోంది. ఏదేమైనప్పటికీ, జిల్లామంత్రి , జిల్లా ఇంచార్జి మంత్రి మధ్య తేడా పొలిటికల్ సర్కిల్లో హాట్ టాపిగ్గా ఉంది.



## నూకాంబిక అమ్మవారి జాతరలో స్వరాల జల్లు

- భక్తులను మంత్రముగ్ధులను చేసిన గాయని గాయకులు

**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** ఉత్తరాంధ్రలో ప్రసిద్ధిగాంచిన నూకాంబిక అమ్మవారి రాష్ట్ర జాతర మహోత్సవాలు అనకాపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ మైదానంలో అద్భుతంగా కొనసాగుతున్నాయి. శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలో, జనసేన పార్టీ ఇంచార్జ్ రామ్కీ పర్యవేక్షణలో జరుగుతున్న ఈ వేడుకలు 27వ రోజుకు చేరుకుని భక్తి, సంస్కృతి రంగులతో కళకళలాడు తున్నాయి.ఆదివారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమాల్లో భాగంగా ప్రముఖ గాయని గాయకులు గీత మాధురి, శ్రీకృష్ణల స్వరాభిషేకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తమ మధుర గానంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన ఈ గాయకులు, వేదికను భక్తి



రసంతో నింపేశారు.ఈ నెల రోజులు జాతరలో భాగంగా ప్రముఖ వైద్యుడు , ప్రొఫెసర్ డాక్టర్ గొట్టు ముక్కల అచ్యుత రామ రాజు కు శాసనసభ్యులు చేతుల మీదగా జాతర పురస్కారం అందజేసి సత్కరించారు. అలాగే గాయని గాయకులు కూడా శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చేతుల మీదుగా గీత మాధురి, శ్రీకృష్ణలను ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం శ్రీరాముని భక్తి గీతాలతో ఎన్టీఆర్ మైదానం మారుమోగగా, అనకాపల్లి పట్టణమంతా పండగ వాతావరణంలో మునిగిపోయింది. ఈ స్వరాభిషేకం కార్యక్రమాన్ని వీక్షించేందుకు అనకాపల్లి జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి గానామృతంలో తేలియాడారు. మొత్తంగా, నూకాంబిక అమ్మవారి జాతరలో జరిగిన ఈ స్వరాభిషేకం కార్యక్రమం భక్తి, సంగీతం కలయికగా నిలిచి అందరి మనసులను గెలుచుకున్నాయి

## ఘనంగా అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు

**భీమునిపట్నం , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** భీమిలి మార్కెట్ కమిటీ ఎదురుగా గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీలో ఘనంగా అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ఉత్తరాంధ్ర దళిత నాయకులు భాగం గోపాలరావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తగరపువలస ఎలక్ట్రికల్ ఏఈ బొట్ట రవి, రెండో వార్డు మాజీ కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, టిడిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, టిడిపి పార్టీ మూడో వార్డ్ అధ్యక్షులు గోలగాని నరేంద్ర ప్రముఖ అంబేద్కర్ వాది గోడి నాగేశ్వరరావు, సుజాత దంపతులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గోడి నాగేశ్వరరావు బుద్ధవందనం తో సభ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎలక్ట్రికల్ ఇంజనీర్ బొట్టా రవి మాట్లాడుతూ విభిన్న కులాలు విభిన్న మతాలు గల సువిసాల భారతదేశానికి భారత రాజ్యాంగాన్ని రచించిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. పిమ్మట స్వర్గీయ ఉండ్రు శ్రీనివాసరావు, స్వర్గీయ ఉండ్రు పార్వతి గార్ల జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు గోడి నాగేశ్వరరావు, గోడి సుజాత వారి కుమార్తెలు డాక్టర్ గోడి సంఘమిత్ర, గోడి శ్రీ మిత్ర, గోడి సుమిత్ర గార్ల ఆర్థిక సహాయంతో గత సంవత్సరం 10వ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన 14 మంది విద్యార్థినీ విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించారు.

# విజయనగరంలో ఘనంగా డాక్టర్ హానిమన్ జన్మదిన వేడుకలు



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 :** హోమియోపతి వైద్య విధానం ద్వారా ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యాన్ని అందించవచ్చు. హానిమన్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు సేవా దృక్పథంతో ముందుకు సాగాలి."అని వైద్యులు, విద్యార్థులను మరియు ఇంటర్న్లను ఉద్దేశించి హెూమియోవైద్యులు విజ్ఞప్తి చేశారు. హోమియోపతి వ్యవస్థాపకులు డాక్టర్ శామ్యూల్ హానిమన్ జన్మదినాన్ని పురస్కరించుకుని, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజిషియన్స్ విజయనగరం యూనిట్ ఆధ్వర్యంలో స్థానిక మెసోనిక్ టెంపుల్ వద్ద ఆదివారం ఘనంగా వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో సుమారు 65 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందు లను పంపిణీ చేశారు. రోగులకు మెరుగైన సేవలందించే క్రమంలో ఉచితంగా షుగర్ టెస్ట్, రక్తపోటు పరీక్షలతో పాటు అవసరమైన వారికి వైద్య పరీక్షలు కూడా నిర్వహించారు. ఈ సేవా కార్య క్రమంలో తిరు మల మెడికవర్ హాస్పిటల్స్ అపోలో డయా గ్నోస్టిక్స్ వారు భాగస్వా ములై ఉచిత సేవలను అందిం చారు. ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనివాస్ నేతృత్వ ంలో జరిగిన ఈ కార్య క్రమం లో ప్రముఖ వైద్యు లు డాక్టర్ కామరాజు,డాక్టర్ కృష్ణా రావు, డాక్టర్ శశి కుమార్, డాక్టర్ కె.వి. రమణ ,డాక్టర్. సాయి ప్రవీణ ఎలిశెట్టి ,డాక్టర్ పి.బి. వినీష, డాక్టర్ గీతా కుమారి, డాక్టర్. విష్ణు ప్రియ, మరియు డాక్టర్. ప్రియాంకలుపాల్గొన్నారు.

# ఆరోపణలు లోకం చుట్టేస్తున్నా పట్టని పవన్!?

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 :** ఇంతకీ నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవిపై వచ్చిన మనీ లాండరింగ్ ఆరోపణలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గాని..జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గాని అంత సీరియస్ గా పట్టించుకున్నట్టు కనిపించలేదు.తమ ఎమ్మెల్యేపై అంత తీవ్ర ఆరోపణలు వచ్చి విషయం ఏకంగా కేంద్ర ఎన్నికల కమిషన్ వరకు వెళ్ళినా కూటమి ప్రధాన నాయకులిద్దరూ అంత గుంభనంగా ఉండిపోవడం విమర్శలకు తావిస్తోంది. నిజానికి నెల్లిమర్ల జనసేన ఎమ్మెల్యేపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..ఆమె ఎన్నికే చెల్లదేమో అనేంత పరిస్థితి ముంచుకొస్తుందేమో.. ఔను మరి.. ఎన్నికల సమయంలో మనీ లాండరింగ్ కు పాల్పడ్డారన్న ఆరోపణలు సామాన్యమైనవా అసలే ఆమె పార్టీ అధినేత చీటికీ మాటికీ నిజాయితీ గురించి మాట్లాడే జనసేనాని.. 2024 ఎన్నికల్లో కోట్లాది రూపాయల ధనం మనీ లాండరింగ్ ద్వారా చేతులు మారిందన్న ఆరోపణ భారత ఎన్నికల కమిషన్ వరకు వెళ్ళినా వివరణ ఇచ్చేందుకు ప్రయత్నించించని మహిళా ఎమ్మెల్యే తీరు పలు విమర్శలు ఎదుర్కొంటున్న వైనం ఇంత వివాదానికీ విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గం వేదికగా మారింది. ఇక్కడి నుంచి 2024 ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన లోకం మాధవి ఆ ప్రాంతంలో ప్రముఖ సంస్థ మిరాకిల్ అధినేత.. ఆ సంస్థలో ఉద్యోగుల సంఖ్య వందల్లోనే ఉంటుంది.. అందరూ యాజమాన్యానికి నమ్మకమైన వారే.. ఆ నమ్మకాన్నే ఎన్నికల ప్రయోజనాల కోసం వాడుకున్నారట లోకం మాధవి.. అసలేం జరిగింది.. ఎందుకు అంత తీవ్రమైన ఆరోపణలు మొదలయ్యాయి.. ఏమా కథ..ఎన్నికల సమయంలో ఉద్యోగులందరి ఖాతాల్లోకి మిరాకిల్ యాజమాన్యం భారీ మొత్తాల్లో జమ చేసి ఆ నగదును ఎన్నికల్లో జనాలకు పంపిణీ చేయడానికి వినియోగించారన్నది ఆరోపణ..ఇంతకీ ఇప్పుడిదంతా ఎలా బయటపడిందనా..అదీ చూద్దాం.. అంతా బాగున్నంతకాలం అన్నీ బానే సాగిపోతాయి. అయితే ఎక్కడో ఒక దగ్గర తేడా జరిగినప్పుడు మొత్తం కథ బయటికి వచ్చేస్తుంది. ఇప్పుడు లోకం మాధవి విషయంలో అదే జరిగినట్టుంది. ఇంతకీ ఏం జరిగిందంటే మిరాకిల్ సంస్థలో పనిచేసి మానేసిన ఒక ఉద్యోగి మొత్తం ఆధారాలతో సహా ఈ వ్యవహారాన్ని బయటపెట్టేసాడు.. బయట పెట్టడం అంటే మామూలుగా కాదండోయ్.. ఏకంగా ఎన్నికల కమిషన్ కి ఫిర్యాదు చేయడంతో ఇప్పుడు ఈ వివాదం రాజకీయ వర్గాల్లో పెను సంచలనానికి కారణమైంది. ప్రతిపక్షం ఈ వివాదాన్ని ఆయుధంగా చేసుకొని అప్పుడే లోకం మాధవి ఎన్నికైన తీరుపై విరుచుకుపడుతోంది .మొన్న ఎన్నికల్లో మాధవి చేతిలో పరాజయం పాలైన బడ్డుకొండ అప్పల నాయుడు ఈ వివాదంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు అలాగే విజయనగరం జిల్లా సమన్వయకర్త జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కూడా ఈ వివాదాన్ని ప్రస్తావిస్తూ విజయనగరం జిల్లా రాజకీయాల్లో ఇంతటి అవినీతి ఇప్పటివరకు చోటు చేసుకోలేదని.. ప్రశాంతమైన ఈ జిల్లాలో ఇలాంటి పోకడలకు కారణమైన లోకం మాధవి ఎంతటి శిక్షకైనా అర్హురాలైనని అంటున్నారు .ఈ వివాదం బయటపడినందున లోకం మాధవి ఎన్నికను తక్షణమే రద్దు చేయాలని వైఎస్ఆర్సిపి నాయకులు డిమాండ్ చేస్తున్నారు ..ఇప్పుడు బంతి పవన్ కళ్యాణ్ కోర్టులో ఉంది. ఉన్న 21 ఎమ్మెల్యేలలో ఇప్పటికే బాలరాజు..అరవ శ్రీధర్ ఆరోపణలు ఎదుర్కొని పార్టీకి ఎనలేని చెడ్డ పేరు తెచ్చారు .ఇప్పుడు ఆ కోవలోకి లోకం మాధవి చేరారు .మిగిలిన ఇద్దరితో పోలిస్తే లోకం మాధవిపై వచ్చిన ఆరోపణలు మరింత తీవ్రమైనవి. ఇవి జనసేన పార్టీకి ..జనసేనని పవన్ కళ్యాణ్ ప్రతిష్టకు తీరని మచ్చ తెచ్చేవి.. నిజానికి 2024 ఎన్నికల్లో చాలా ప్రతికూలతల మధ్యన పవన్ కళ్యాణ్ నెల్లిమర్ల నియో జవర్గం టికెట్ ను లోకం మాధవికి కేటాయించారు . పార్టీ ఆవిర్భావం నుంచి సేవ చేస్తున్న ఇద్దరు ముగ్గురిని కాదని ఆయన మాధవి కి టికెట్ కట్టబెట్టారు .ఎన్నికల సమయంలో అసంతృప్తులు కొంత మొహం చాటేస్తుంటే వారికి నచ్చజెప్పి మరీ పవన్ కళ్యాణ్ లోకం మాధవి గెలుపునకు పూర్తిగా సహకరిం చారు. అంతేకాదు మంత్రివర్గ నిర్మాణ సమయంలో కూడా మాధవికి పదవి వస్తుందని ఊహాగానాలు గట్టిగా వినిపించాయి.పవన్ కళ్యాణ్ అంతగా ప్రాధాన్యత ఇచ్చిన మాధవి ఇప్పుడు ఇలా పార్టీ పరువు పోయే విధంగా ఆరోపణలు ఎదుర్కోవడం పవన్ కళ్యాణ్ ను కాస్త ఇరకాటంలో పెడుతున్నట్టే. ఈ విషయంలో విపక్షాలతో పాటు స్వపక్షంలో కూడా కొంత విమర్శలు ఎదుర్కొనే పరిస్థితి తప్పదు ..మరి పవన్ కళ్యాణ్ మౌనం వీడి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి. తీసుకోకుంటే ఆయనకు..పార్టీకి చెడ్డపేరు తప్పదు..

## మాక్ పార్లమెంట్‌లో
# జిల్లా యువత ప్రతిభ



**విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 :** భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ 'మేరా యువ భారత' ఆధ్వర్యంలో అమరావతి లో జరుగుతున్న ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి కార్యక్రమంలో విజయనగరం జిల్లా యువత తమ సత్తా చాటారు. ఆదివారం జరిగిన మోక్ పార్లమెంట్ లో జిల్లాకు చెందిన ముగ్గురు యువతీ యువకులు కేంద్ర మంత్రుల పాత్రల్లో అద్భుతమైన వాగ్ధాటిని ప్రదర్శించి అందరి ప్రశంసలు అందుకున్నారు.

**మంత్రులుగా జిల్లా యువత:**

చెరుకూరి అక్షిత: హోం మంత్రిగా (ఎశీఎవ వీఱఅఅర్‌వతీ) పార్లమెంటులో కీలక అంశాలను ప్రస్తావించారు. కె. కిరణ్ సాయి: కార్పొరేట్ వ్యవహారాల మంత్రిగా తన గళాన్ని వినిపించారు. కళ్ల వెంకట హిరణ్ మయి: విదేశీ వ్యవహారాల మంత్రిగా అంత ర్జాతీయ అంశాలపై చర్చించారు. మహిళా శక్తికి పెద్ద పీట: ఈ కార్యక్రమంలో కేవలం విజయనగరం నుండే కాకుండా, ఆంధ్ర ప్రదేశ్‌లోని వివిధ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో యువతులు, మహిళా ప్రతినిధులు పాల్గొని 'నారీ శక్తి'ని చాటారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన 896 మంది ప్రతిభావంతుల్లో మహిళల భాగస్వామ్యం అత్యధికంగా ఉండటం విశేషం.

**రేపు ప్రధాన మంత్రితో చారిత్రాత్మక భేటీ:**

మోక్ పార్లమెంట్‌లో రాణించిన ఈ ముగ్గురు యువతీ యువకులు, రేపు (ఏప్రిల్ 13) సాయంత్రం 4:00 గంటలకు గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తో జరిగే వర్చువల్ ముఖాముఖి లో నేరుగా సంభాషించనున్నారు. దేశాభివృద్ధిలో యువత పాత్ర, డిజిటల్ విప్లవం మరియు నవ భారత్ నిర్మాణంపై ప్రధాని వీరికి దిశానిర్దేశం చేయనున్నారు. విజయనగరం జిల్లా పేరును జాతీయ స్థాయిలో నిలబెట్టిన అక్షిత, కిరణ్ సాయి మరియు హిరణ్ మయిలను జిల్లా యువజన అధికారి మరియు జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా అభినందించారు.

# వేణు దత్త సువర్ణ లక్ష్మి దాంపత్య వ్రతం

## తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహణ

**విశాఖపట్నం , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** పాత వెంకోజీపాలెం - హెచ్ బీ కాలనీ రోడ్ లో ఉన్న ఎంవివి ప్రెసిడెన్సీ ఆడిటోరియంలో.. ఆదివారం.. వేణు దత్త సువర్ణ లక్ష్మి దాంపత్య వ్రతం నిర్వహించారు. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ - రాధిక దంపతుల ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా బి.వి.రామ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో పాటు, బిజెపి అగ్రశ్రేణి నాయకుడు మురళీ మనోహర్ జోషి లాంటి ఎందరో ప్రముఖులు ఆశీర్వాదాలు పొందిన భగవాన్ రామదత్త వద్ద శిష్యరికం చేసిన ముగ్గురు గొప్ప వ్యక్తులతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రజలందరూ క్షేమంగా ఉండాలనే మంచి సంకల్పం కూడా ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. తమ దంపతులతో పాటు 50 మంది దంపతులు మంగళప్రదమైన కంకణాలు కట్టుకుని పూజలు చేశారన్నారు. ఇదిలా ఉండగా మే10వ తేదీన హైదరాబాదులోని జడ్చర్ల వద్ద అవదూత భగవాన్ రామదూత స్వామి.. తన తపస్సును భక్తులకు ధారా దత్తం చేస్తారన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొనే వారికి అన్ని కష్టాలు అడ్డంకులు తొలగిపోతాయని పేర్కొన్నారు. జడ్చర్లలో అవదూత స్వామివారి ఆశీస్సులను పొందాలని భావించేవారు తనను సంప్రదించాలన్నారు. అంతే కాకుండా ఆగస్టు మాసంలో విశాఖలో స్వామివారి ఆశీస్సులతో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.



## ఎన్‌హెచ్ 516 ఈ రోడ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ నిషాంతి



**జి మాడుగుల , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారి (ఎన్ హెచ్ 516ఈ ) విస్తరణ తో అనుసంధాన రహదారుల నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిషాంతి. టి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆమె జి.మాడుగుల మండలంలో పర్యటించి, ఎన్ హెచ్ 516 ఈ రోడ్డు జరుగుతున్న పనుల తీరును పరిశీలించారు. జి.మాడుగుల నుండి ఉరుము జంక్షన్ వరకు, అలాగే డి.గొందూరు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాకపోకలకు ఇబ్బంది కలగకుండా నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా బైపాస్ రోడ్ల నిర్మాణం వల్ల ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని, వర్షాకాలం ప్రారంభం కాకముందే కీలకమైన పనులన్నీ పూర్తి చేయాలని సైట్ ఇంజనీర్ లోకేష్ కు,కాంట్రాక్టర్లకు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సైట్ ఇంజనీర్ ఈ పనులన్నీ నవంబర్ నాటికి పూర్తి జరుగుతాయని వివరించారు. నాణ్యతలో రోడ్డు నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు జరగాలి. నిర్ణీత కాలపరిమితిలోగా ఉడుము జంక్షన్ తో పాటు బైపాస్ రోడ్డు పనులను ముగించాలని తెలియజేశారు. ప్రజల సౌకర్యార్థం నిర్మాణ సమయంలో ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలిని తెలిపారు. ఎన్ హెచ్ 516 ఈ రోడ్డు పనులపై పూర్తి వివరాలు తో సంబంధించిన అధికారులు ప్రణాళికల రూపొందించు కొని,సోమవారం పాడేరు కలెక్టరేట్ కు రావాలని ఈ పనులు సంబందించిన, కాంట్రాక్టర్స్, ఇంజనీరింగ్ సిబ్బంది సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలియజేశారు.జి.మాడుగుల నుండి నేరుగా కొత్తపల్లి జలపాతానికి చేరుకొని పరిశీలించారు. టూరిస్ట్ అధికారులతో టూరిస్టుల తాకిడి వాటర్ ఫాల్స్ వద్ద మౌలిక సదుపాయాలపై సంబంధిత టూరిజం, రెవిన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్కూల్ పిల్లలకు వేసవి సెలవుల కావడం వల్ల పిల్లలు వారి తల్లిదండ్రులు,పెద్దలు ఎక్కువ సంఖ్యలో వాటర్ ఫాల్స్ లకు వస్తారని, వారి వారి పిల్లలకు తల్లిదండ్రులే బాధ్యత వహించాలని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. వాటర్ ఫాల్స్ లో అనుమతులు లేని ప్రదేశాలకు అనుమతించాలని అలాంటివి ఉంటే ముందుగానే టూరిస్టులకు తెలియజేయాలని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ అనుమతులు లేని వాటర్ పార్క్ లో ఉంటే అలాంటి నిషేధిత ప్రాంతాలలో పిల్లలు వెళ్ళరాదని వారి తల్లిదండ్రులకు స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు సిబ్బంది ముందుగానే గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలి. రెవిన్యూ,టూరిజం,ఫారెస్ట్ పంచాయతీరాజ్ అధికారులు కమిటీగా ఏర్పడి వచ్చే టూరిస్టులకు అవగాహన కల్పించాలన్నారు.?ఈ కార్యక్రమంలో సైట్ ఇంజనీర్ లోకేష్, టెక్నికల్ స్టాఫ్ టీం లీడర్ శ్రీనివాస్, రవికుమార్, మండల రెవెన్యూ సర్వేయర్ మోహన్ రావు, వీఆర్వో సింహాచలం బంధిత శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది , నిర్మాణ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# మా మార్కెట్‌కు దారి చూపండి!

**- మరుగుదొడ్లు, తాగునీరు, కరెంటు సౌకర్యాలు కల్పించాలి**
**- మున్సిపల్ కూరగాయలు, చేపలు, మాంసము మార్కెట్లో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**విజయనగరం , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** పార్వతీపురం మున్సిపల్ చేపలు, మాంసం మార్కెట్లో సమస్యలు ఈత కొడుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎద్దేవా చేశారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడు, ఓబిసి జిల్లా చైర్మన్ సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, నియోజకవర్గ చైర్మన్ బంకరు ప్రకాష్ రావు, ఏవో గంట మోహన్ రావు తదితరులు పార్వతీపురం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఉన్న నెహ్రూ కూరగాయలు, చేపలు, మాంసపు మార్కెట్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా మార్కెట్లలో వ్యాపారులు, మార్కెట్ యూని యన్ ప్రతినిధులతో వారు మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ వ్యాపారులు పలు సమస్యలను కాంగ్రెస్ పార్టీ నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. మార్కెట్లో తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. మరుగుదొడ్లు లేకపోవడంతో నరకయాతన అనుభవిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళలు పరిస్థితి దారుణంగా ఉందన్నారు. కరెంట్ లేకపోవడంతో మార్కెట్లో ఎక్కువసేపు ఉండలేని పరిస్థితి ఉందన్నారు. చేపలు, మాంసం మార్కెట్ కు రాకపోకలు సాగించేందుకు రహదారి సదుపాయం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. దీనివలన వ్యాపారాలు కూడా జరగటం లేదన్నారు. పలువురు ఉన్న షాపులను మూసివేసే దుస్థితి నెలకొందన్నారు. ఉన్న రేకు షెడ్లు కూడా సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. మార్కెట్లో శానిటేషన్ వర్క్ సక్రమంగా జరగకపోవడంతో దుర్గంధం మధ్య వ్యాపారాలు చేస్తూ అనారోగ్యానికి గురవుతున్నామన్నారు. వినియోగదారులు కూడా మార్కెట్కు వచ్చేందుకు ఇష్టపడటం లేదన్నారు. దీంతో దాదాపు వినియోగదారులు బెలగాంలో ఉన్న మార్కెట్లకు వెళుతున్నారన్నారు. దీంతో తమ వ్యాపారాలు జరగడం లేదన్నారు. మార్కెట్లో ఆవులు బెడద ఎక్కువగా ఉందన్నారు. దొంగతనాలు నిత్యం జరుగుతున్నాయన్నారు. కోల్డ్ స్టోరేజీ లేక వ్యాపారాలు బాగా నష్టపోతున్నాయన్నారు. చేపల మార్కెట్లో వ్యాపారులు పరిస్థితి గడ్డు కాలమన్నారు. ఆయా సమస్యలు విన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మార్కెట్లో మెరుగైన సౌకర్యాలు కల్పించే విషయంలో ఇటు వైసిపి, అటు కూటమి పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు. మార్కెట్లను ఎన్నికల్లో హామీలకు మాత్రమే వినియోగించుకుంటున్నారన్నారు. ప్రత్యేక పాలనలోనైనా మార్కెట్ ను వేధిస్తున్న సమస్యలు పరిష్కరించాలన్నారు. చేపల మార్కెట్ కు ప్రత్యేక పాలనలో దారి చూపించాలన్నారు. కాంగ్రెస్ పాలనలో తెచ్చిన ఐడిఎసఎంటి షాపుల వ్యవహారాలను గాడిలో పెట్టాలన్నారు. మారు అద్దెలతో నడుస్తున్న షాపుల లెక్కలు తేల్చాలన్నారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఉండే బంజరు దొడ్డి స్థలం ఏమైందో నిగ్గు తేల్చాలన్నారు. మున్సిపాలిటీకి ఆదాయం తెచ్చి పెట్టే మార్కెట్లలో మెరుగైన సౌకర్యాలు కల్పించడం చేతకాకపోతే, కనీస సౌకర్యాలైన మరుగుదొడ్లు, మంచినీరు, కరెంటు, కాలువలు, రోడ్లు తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. అలాగే ప్రతిరోజు చుట్టుప్రక్కల గ్రామాల నుండి కూరగాయలు తెచ్చే రైతులకు ఆశ్రయం కల్పించాలన్నారు. వారు రోడ్లపై కూరగాయలు విక్రయించటం చూస్తే రైతుల పట్ల ఈ ప్రభుత్వం ఎంతటి సవతి ప్రేమ కనబరుస్తుందో తెలుస్తోందన్నారు. తక్షణమే మార్కెట్లలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వైసిపి, కూటమి పాలనలో మార్కెట్లలో సమస్యలు పరిష్కారం కాలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఆయా సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయన్నారు.

## నాతవరం మండలంలో కోడిపందాల స్థావరంపై దాడి..తొమ్మిది మంది అరెస్టు



**అనకాపల్లి (నాతవరం) , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, నర్సీపట్నం రూరల్ సర్కిల్ సిఐ రేవతమ్మ పర్యవేక్షణలో నాతవరం పోలీసులు జూదరులపై ఉక్కుపాదం మోపారు. ?నాతవరం మండలం, వీబీ అగ్రహారం గ్రామంలో జరుగుతున్న మాసమ్మ తల్లి జాతరను ఆసరాగా చేసుకుని కొందరు వ్యక్తులు రహస్యంగా కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఈ మేరకు నాతవరం ఎస్సై వై.తారకేశ్వరరావు మరియు వారి సిబ్బంది ఆదివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ?ఈ దాడుల్లో కోడిపందాలు ఆడుతున్న తొమ్మిది మంది (09) వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి ఈ క్రింది వాటిని స్వాధీనం చేసుకున్నారు. నగదు: 8,500 రూపాయలు, ?కోడిపుంజులు: 04 లభించాయి. ఈ సందర్భంగా ఎస్సై తారకేశ్వరరావు మాట్లాడుతూ, పండుగలు లేదా జాతరల పేరుతో చట్టవిరుద్ధమైన జూదక్రీడలు, కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## శ్రీకాకుళం నగర పరిధిలో డ్రోన్ నిఘా

**శ్రీకాకుళం , ఏప్రిల్ 12 (మనసులో మాట) :** శ్రీకాకుళం ఒకటవ మరియు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని అరసవిల్లి, ఖాజీపేట, భైరవానిపేట, శాంతి నగర్ కాలనీ, నాగావళి రివర్ వ్యూ పార్క్, బలగ తదితర నది పరివాహక ప్రాంతాలు మరియు పట్టణ చివర ప్రాంతాలలో నిర్మానుష్య ప్రదేశాలలో డ్రోన్ నిఘా ఏర్పాటు చేయడం జరుగుతోంది.

జిల్లా ఎస్పీ కే.వి. మహేశ్వర్ రెడ్డి, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆదివారం శ్రీకాకుళం పట్టణ పోలీస్ స్టేషన్ లు పరిధిలో పరిసర ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించడం, గంజాయి వినియోగం, పేకాట, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్ తదితర నేరాలను అరికట్టేందుకు డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ నిర్వహించారు. పాడుబడిన భవనాలు, ఖాళీ ఇళ్లు మరియు అనుమానాస్పద ప్రదేశాలపై డ్రోన్ కెమెరాల ద్వారా చిత్రీకరణ చేపట్టడం జరిగింది. బహిరంగంగా మద్యం సేవించడం, గంజాయి వినియోగం వంటి చట్టవ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడుతున్న వారు గుర్తించబడిన పక్షంలో, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.